Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 2-10-1944 No. 147

316135

ఆంధ్రరాష్ట్ర దీక్షాదినము

అక్టోబరు 23 న ప్రభుత్వ ప్రత్యుత్తరాన్ని ఆక్షేపిస్తూ సభలు జరుపవలెను

ఆంధ్రమహాసభ కార్యవర్గతీర్మానాలు

మదరాసు, అక్టోబరు 1: ఆంధ్రమహాసభ కార్యవర్గసమావేశం సర్ విజయరాగారి అధ్యక్షతన నిన్న వుడ్‌లాండ్స్ హోటల్లో సమావేశమైనపుడు మొత్తము 29 మందిసభ్యులలో 12 సభ్యులు హాజరయిరి. ఈదినన తీర్మానములు ఏకగ్రీవముగ నామోదింపబడినవి.

ఆంధ్రరాష్ట్రనిర్మాణమునూర్చి ప్రభుత్వమువారు అన్యాయపు కొసంగిన జవాబు ఖండించుచు తిరుపతిలో గావింపబడిన తీర్మానము ఆమలు జరుపుటకై ప్రతి తాలూకా కేంద్రమునందును, గ్రామమునందును అక్టోబరు 23న ఆంధ్రరాష్ట్ర దీక్షాదినముగా పాటించి, సభలుచేసి, తిరుపతి తీర్మానము సభలో ఆమోదించి మహాసభ కార్యాలయమునకు, ప్రభుత్వమువారికి పంపవలెనని ప్రజలు కోరబడిరి. ఇందువియయమై తమ ప్రచారము గావించుటకు కార్యదర్శులు మరికొందరు కార్యవర్గసభ్యులు అక్టోబరు 10 నుండి 23 వరకు అన్నిజిల్లాలలో సంచారము చేయుదురు.

నాగార్జునకొండ శిల్పాలు

నాగార్జునకొండయందలి ప్రాచీన వస్తుసంచయమును, అక్కడి మ్యూజియమునుండి తొలగించుటకు ఆన్ష్ పరిశోధనశాఖవారు ఆలోచించుచున్నటుల తెలియవచ్చినది. మూడు సంవత్సరముల క్రిందటనే లక్షరూపాయలు వెచ్చించి ఒక మ్యూజియమునుకట్టించి అచ్చట ఈవస్తుసంచయాల నుంచుటకు చేయబడిన ప్రభుత్వార్పణమునకు ఈప్రస్తుతచర్య విరుద్ధముగానున్నది. ఆంధ్రదేశమునందలి పురాతనవస్తువులను ఆంధ్రదేశమునందే వుంచవలయును గాని, తదితర ప్రాంతములకు తీసికొనిపోవుట ఆంధ్రులకేమాత్రమును సమ్మతముగాదు. ఆంధ్రదేశములో మిగిలియున్న ఈమాత్రము ప్రాచీనవస్తువులనుకూడ సంగ్రహింపచూచుట అక్రమము. ఇదివరకే అమరావతిమున్నగు స్థలములయందలి పురాతన వస్తువులు ఇతరచోట్లకు చాలాభాగముతీసికొనిపోబడెను. ఆర్షపరిశోధనశాఖవారు ఇట్టిపద్ధతుల నికముందు విరమించుగాని, యిట్టివస్తువులను అన్నింటిని, ఇకముందు నాగార్జునకొండయందే యుంచి, అచటి మ్యూజియం అభివృద్ధిపరచవలయునని ఈసభవారు కోరుచున్నారు. ఈసందర్భములో ఆర్షశాఖవారితోను ఆశాఖకు జెందిన కేంద్రప్రభుత్వ సభ్యులతోను ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు అధ్యక్షులు సర్ విజయరాగారిని కోరుచూ తీర్మానించడమైనది. ఇదేసందర్భములో భారతశాసనసభలోని మద్రాసు సభ్యులను సహకారము తగు శ్రద్ధనహించమని ఈసభవారు కోరుచున్నారు. ఇదేసందర్భములో ఆంధ్రదేశములోని స్థానికసంస్థలు ఇతర ప్రజాసంస్థలు ఆర్షశాఖవారి ఈ ప్రయత్నములను ప్రతిఘటించుచూ తీర్మానములను గావించవలెనని వారిని సభవారు కోరుచున్నారు.

రాయలసీమలో ప్రచారం

రాయలసీమలో ప్రచారంసలుపుటకు మహాసభ శ్రాంచీలను ఏర్పరచుటకు శ్రీహరిసర్వోత్తమరావు, జి.పి పున్నయ్యశాస్త్రి, నరసిహాదేవర సత్యనారాయణ, వుయ్యాల కుమారరాజు, రాజ పెద్దసుబ్బరాయడుగార్లు ఒకఉపసంఘంగ ఏర్పడిరి. వారు అక్టోబరు 15 మొదలు 23 వరకు రాయలసీమ జిల్లాలలో పర్యటనంచేసి వెడరు.

విశాఖపట్నంజిల్లాలో క్షామము

విశాఖపట్నంజిల్లాలో పర్యటనమొనర్చి అచ్చటి క్షామపరిస్థితులగూర్చి సమగ్రమగ నివేదికను తయారుచేయుటకు శ్రీయుతులు జి.హెచ్.సర్వోత్తమరావు, జి.వి. పున్నయ్యశాస్త్రి, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎల్. రాజు, మారేపల్లి రామచంద్రకవిగార్లు ఉపసంఘంగ నియమింపబడిరి.

జయపూరు సంస్థానం

జయపూరు సంస్థానాన్ని కోర్టు ఆఫ్ వార్డ్సు స్వాధీనమొనర్పవలెనని కొందరు గావించుచున్న ఆందోళనను నిరసిస్తు ఈ విషయమై అధ్యక్షులవారు మద్రాసు ప్రభుత్వములో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలెనని ఒక తీర్మానంగా వింపబడెను. మదరాసు దేశీయ వైద్యపాఠశాలను ప్రభుత్వము మూసివేయుట సబబుగ లేదని తలంచుచు అది వెంటనే తెరపించుమని, విద్యార్థుల యిక్కట్టులతొలగించునని ప్రభుత్వమువారు కోరబడిరి.

గోదావరి పుష్కరసంఘ నివేదికపై చర్చ వచ్చేసభకు వాయిదా వేయబడెను.

సభ ప్రారంభమున కార్యదర్శి హరిసర్వోత్తమరావుగారు ప్రభుత్వమువారు సర్ విజయరాగారి కొసగిన జవాబునకు ప్రత్యుత్తరముగ కీర్తిమసు లేఖను ప్రభుత్వకార్యదర్శికి తాము పంపియుండెననియు దాని కింకను జవాబు రాలేదనియు తెలిపిరి.

వచ్చే కార్యాచరణ సంధ్యాలలో జరుపుటకు నిర్ణయింపబడెను.

గాంధిమహాత్ముని వార్ధా ప్రయాణం

కస్తూరిబాయి నిధి వసూళ్లు 80 లక్షలకు పైబడినది

బొంబాయి, సెప్టెంబరు 30: గాంధి మహాత్ముడు తన పాత్రితో నేటిదినం మధ్యాహ్నం సేవాగ్రామమునకు ప్రయాణమైరి. శ్రీయుతులు ఆర్. డి. బిర్లాగారు, బొంబాయి మేయరు నాగిను దాసు మాస్టర్‌గారు గాంధిగారిని మరుగారు జవల నిన్న ఒక రైల్వే లేఖలు క్రాసింగుకు మోటారులో తీసికొనిపోయిరి. అచ్చట నాగపూరు నెయిలు ఆపబడెను. రైలుపెట్టెయందు క్రిందికి దింపబడిన నిచ్చెన సహాయంతో గాంధి మహాత్ముడు బండి ఎక్కెను. వీరు నెలుత్తొమ్మిది 22 దినములు బొంబాయిలో నుండిరి.

కస్తూరిబాయి నిధి

గాంధిమహాత్మునితోపాటు కస్తూరిబాయినిధి కార్యదర్శి శ్రీధక్కరుగారు, ప్రయాణమైనారు. ఇంతవరకు ఈనిధికి 80 లక్షలకు పైబడిన మొత్తం వసూలుచేయబడినది. ఈమొత్తం అంతా బొంబాయి బాంకీలలో డిపాజిటు చేయబడినది. ధక్కరుబాబుగారు బాంకు పర్సిపికేట్లతో ప్రయాణం చేయుచున్నాడు: 2-వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సేవాగ్రామంలో కస్తూరిబాయి కుటీరం ఎదుట జరుగు సభలో శ్రీధక్కరుగారు 80 లక్షల బాంకిపర్సిపికేట్లు గాంధిగారికి కానుకగ సమర్పించెదరు ఈనిధికి ఇప్పటికి 80 లక్షలు వసూలు బొంబాయి కార్యాలయం చేరినదనియు, అన్నిరాష్ట్రాలలో అసుకొన్న మొత్తం కంటె ఎక్కువ మొత్తం వసూలైనదనియు, ఒక్క బొంబాయిలో 20 లక్షల పైచిలుకు వసూలైనదనియు, ఈనిధి మరియు పాకి వసూళ్లు 90 లక్షలు దాటవచ్చుననియు ఒక ప్రకటన గావింపబడినది.

బొంబాయినుండి సి. రాజగోపాలాచారిగారు, సంయుక్తరాష్ట్రములనుండి శ్రీమతి విజయలక్ష్మిపండిట్, డాక్టరు కట్జుగార్లు, బెంగాలునుండి యస్. సి. దాస్ గుప్తగార్లు వార్ధా ప్రయాణమై పోవుచున్నారు.

మనసారా పూజాంజలి పట్టండి

హరిజనులు యావత్తందరికీ హరిజననాయకుల విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 30: అఖిలభారత హరిజన సమితికి అధ్యక్షుడైన పండిత మోహనలాల్ యాత్రీగారున్ను, కార్యదర్శియైన శ్రీ భగత్ అమీచందుగారున్ను ఉభయులూ విలిసి, దేశంలోని యావన్మంది హరిజన సోదరులకున్ను ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:

"గాంధీ మహాత్ముడు మన పాలిటికి తండ్రి మన ప్రియబాంధవుడు. మన శ్రేయోభిలాషి మన హిత చింతకుడు. అటువంటి మహనీయుని పవిత్ర జన్మదినోత్సవసమయమున యావద్దేశవాసులైన హరిజనుల దరూ సప్తాహోత్సవాలు జరిపి, ఆయనకు ఉదుతాభక్తిగా పూజాంజలులు పట్టాలి హరిజనుల ఆభ్యుదయమున్ని ఆయన కాంక్షించారా చూడగలిగేటట్టుగా ఆయనకు చిరాయురారోగ్యాలు ఇమ్మని భగవంతుని భక్తితో ప్రార్థించాలి. సభలూ, సమావేశాలూ జరిపి, ఆ ప్రేమమూర్తిపట్ల భక్తి గౌరవాలు వెల్లడించాలి."

యథాప్రకారం నా ఉద్యోగంలో నేనుండిపోతాను

విలియం ఫిలిప్సు ప్రకటన

వాషింగ్టను, సెప్టెంబరు 30: న్యూఢిల్లీలో రూజ్వెల్టు అధ్యక్షుని ఆంతరంగిక ప్రతినిధిగా తన పాతఉద్యోగంలో తాను యథాప్రకారంగానే ఉండిపోతానని అమెరికను రాయబారియైన విల్లియంఫిలిప్సు నేటిదినం ప్రకటించాడు.

రూజ్వెల్టు అధ్యక్షుడు నేటిదినం విల్లియం ఫిలిప్సుకు దర్శనమిచ్చి, ఆయనతో అవీ యివీ మాట్లాడారు. అయితే, ఆయనరాకకు కారణాలు మాత్రము ఇంతవరకూ బయటపడలేదు.

అధ్యక్షునితో మాట్లాడవలసిన సంగతులన్నీ సవిస్తరంగా మాట్లాడి, శ్వేతభవనంనుంచి బయటికి రాగానే విల్లియంఫిలిప్సు తానింకా కొన్నాళ్లపాటు అమెరికాలో ఉండి విశ్రాంతి తీసుకోదలచినట్లు వెల్లడించాడు. గాంధీ-జిన్నా సంభాషణలు భగ్నమైపోయిన సంగతిని గురించి పత్రికల్లో చూచిందెంతో అంతేగాని అంతకుమించి కొత్త వివరాలేమీ తనకు తెలియవనికూడా చెప్పాడు.

చర్చిల్ అవివేకానికి భారతదేశమే దృష్టాంతం

భారత రాజకీయ పరిష్కారం పనిపిక్ విజయాన్ని మరీ సమీపానికి తెస్తుంది

చర్చిల్ ప్రధానికి 'డెయిలీ వర్కర్' హితవు

లండను, సెప్టెంబరు 29: కామన్సుసభలో చర్చిలు ప్రధాని గావించిన ప్రసంగాన్ని వ్యాఖ్యానిస్తూ 'డెయిలీ వర్కరు' పత్రిక తనసంపాదకీయంలో ఇలా వ్రాసింది.

"ఎప్పటి పాత మాధ్యమంతోనే ఇప్పటికిన్ని చర్చిలు ప్రధాని తన అవివేక పరమావధినంతా భారతదేశ విషయంలోనే వెల్లడిస్తూ, తన అవివేకానికి దాని నొక దృష్టాంతంగా ప్రదర్శిస్తూ వుండడం మహా విషాదకర విషయం. భారతదేశంలోని పుట్టుకల పరిమాణాన్ని పట్టుకొని, బ్రిటిషు పరిపాలన ప్రసాదించిన అనేక మేళ్లకు అదే ఒక గొప్ప మాసలా అంటూ బహుతుచ్చ బుద్ధితో ఉద్ఘాటించాడు. ఆదేశీయులన్నమన బ్రిటిషు ప్రజతో సమానమైన హక్కులకూ, వాంఛలకూ పాత్రులే అనీ, ఆదేశంకూడా ఒక ప్రబల మిత్రరాజ్యమనీ తలవడంపోయి, ఆషుడు ఆదేశం తనపాలిటి కొక 'రక్షితవ్యదేశ' గా వున్నట్లు వెల్లడించాడు.

యుద్ధాన్ని యెతమట్టుకు సాధ్యమైతే అంతమట్టుకు కురచచేసివేయుడమే ఒక రోజుపాటు అయినాసరే- ప్రస్తుతం అన్ని పనులకూ ముందుమూసుకోవలసిన పని అని చర్చిలు చెప్పినమాట మాత్రము వాస్తవం. భారత రాజకీయాల పరిష్కారం పనిపిక్ విజయాన్ని ఒకరోజుకాదు కదా పెక్కు రోజులు ముందుకు తెచ్చి దగ్గిర పరుస్తుంది."

భారతీయులకు కాలనీలలో సంపూర్ణపౌరసత్వహక్కులు

కార్మికులను సప్లయిచేయు పూర్వం ఇండియా ప్రభుత్వం కోరు షరతు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: ఏకాలనీకైనను భారతకార్మికులను సప్లయిచేసినయెడల ఆకాలనీలో వారు స్థిరనివాస మేర్పరుచుకొనుటకు సంపూర్ణస్వాతంత్ర్య మొసంగబడవలెనను షరతుపైనను, తరువాత నచ్చట వారు సంపూర్ణమగు పౌరసత్వహక్కులు పొందుట కన్ని అవకాశములు కలిగింపబడవలెనను షరతుపైనను అట్లు జరుగవలెనను విధానమును ఇండియా ప్రభుత్వము వారవలంబించుచున్నట్లు నాకు తెలియుచున్నది.

భారత స్వాతంత్ర్యము

ఆంగ్లదేశములో కాంగ్రెస్ ప్రచారము

లండన్, సెప్టెంబరు 30: అక్టోబరు 15 తేదీన బర్మింగ్‌హాములో భారత కాంగ్రెస్ వారుల ఉపసంఘ యాజమాన్యమున కాంగ్రెస్ అభిమానుల వార్షికసమావేశము జరుగనున్నది. ఈసభకు లండన్, లివర్‌పూలు, గ్లాస్గో, న్యూకాసిల్, మిడ్లెండ్సు మున్నగు ప్రదేశములనుండి దాదాపు 800 మంది ప్రతినిధులు వస్తారు. ఈ సందర్భమున సరు ఉపసంఘ కార్యదర్శియగు అమియా అనత బోసుగారును కమెంట్రీ భారత కార్మికుల కార్యదర్శియగు ధౌదరీ అర్బర్ ఖానుగారును బ్రటను నందలి భారతీయులు నుద్దేశించి ఈ క్రింది విజ్ఞప్తి గావించుచున్నారు: భారతీయుల స్వాతంత్ర్యము పోరాటము లేకుండ లభించుట లేదు. ఈ పోరాటముయొక్క స్వరూప స్వభావములను విదేశీయులవారికి తెలియజెప్పుట ప్రస్తుతము విదేశీయులలో నివసించుచున్న భారతీయులు కర్తవ్యమైయున్నది. గ్రేట్ బ్రిటనన దలి భారతీయులకు కాంగ్రెసుపై యెట్టి ఆచంచల భక్తి విశ్వాసములు కలవో ఈ సమావేశము ఋజువు చేయగలదని మేము విశ్వసించుచున్నాము. భారత స్వాతంత్ర్యమును ప్రపంచము అంగీకరింపవలెనని కోరుటకు జరుగనున్న నిరంతర ప్రచారమునకు యిది మొదటి మెట్టుగా నుండునని భావించుచున్నాము.

మొదట బర్మావిషయమై ఈ విధానం అమలునకు తేబడుచున్నది. ఇచ్చట భారత కార్మికులు దేశరక్షణ దళములలో నంతర్భాగముగా పనిచేయుచున్నారు. యుద్ధానంతరము బర్మాలో జరుగు పునర్నిర్మాణ కార్యక్రమ సందర్భమున భారత కార్మికులను ఆదేశములో నుండి నిష్క్రమింపచేయు యిటీవల బర్మాప్రభుత్వమువారు ఇండియా ప్రభుత్వమువారి నడిగిరి. ఇందుకు ఇండియా ప్రభుత్వమువారు సమాధానము పంపుచు యుద్ధానంతరము తీసుకొనక ఈకార్మికులు భారతదేశమునకు తిరిగి వచ్చుటకు సంపూర్ణ స్వాతంత్ర్యమొసంగవలెనని తెలిపిరి. అనగా, ఈ కార్మికులు బర్మాలోనే యుండ నిశ్చయించుకొన్న యెడల సంపూర్ణమగు పౌరసత్వ హక్కులను పొందుటకు వారి కన్ని అవకాశములు కలిగింపవలెనని తెలియజేసిరి. సింహళము విషయమున గూడ యిట్టి నైఖరియే అవలంబింపబడినది. ఇక దక్షిణ ఆఫ్రికా విషయము: బ్రిటోరియా ఒడంబడిక అర్డినెన్సు యిప్పుడు ద. ఆఫ్రికా శాసనసభ సెలెక్టు కమిటీ విచారణలో నున్నది. అక్టోబరు నూన మధ్య భాగమున దానిని సదరు శాసనసభవారు చర్చించి నిర్ణయము గావింతురు. అర్డినెన్సును ఆమోదించి సదరు ఒడంబడికను అమలు చేయుటెంత ఆవశ్యకమో యిటీవల ఇండియా ప్రభుత్వమువారు స్పష్టము చేసియుండిరి. ఈ విషయము కేంద్ర శాసనసభ నవంబరు సమావేశములో చర్చకువచ్చునని అనుకొనుచున్నారు.

త్వరలో సింహళమునకు సోల్‌బరన్ కమిషను రానున్నది. ఈకమిషను యెదుట తమ అభిప్రాయములను తెలియజేయుటకు ఇండియా ప్రభుత్వమువారు సన్నాహములు గావించుచున్నారు. ఈ ఉద్దేశ్యముతోనే సింహళములో స్థిరనివాస మేర్పరుచుకొన్న భారతీయుల ఒక సంఘమును నేర్పరిచియున్నారు. సింహళమునందలి భారతీయుల ప్రతినిధులతో కూడిన రాయబారవర్గ మొకటి సోల్‌బరన్ కమిషను యెదుట సాక్ష్యమిచ్చునని తెలియుచున్నది.

దేశీయ వైద్యపాఠశాల

అక్టోబరు 9 తేది తెరువబడును

మద్రాసు, సెప్టెంబరు 30: సెలవులు ముగియగనే అనగా అక్టోబరు 9 తే దేశీయ వైద్యపాఠశాలను తెరువవలయునని ప్రభుత్వంవారు ప్రిన్సిపాలుకు ఉత్తరవులు పంపిరి. విద్యార్థులపై ప్రిన్సిపాలుగారు తీసికొనిన క్రమశిక్షణ చర్య గూర్చి ప్రభుత్వమువారిట్టి జోక్యము కలగజేసికొనరు.

యావద్వర్గాల ముస్లిముల సమావేశం

స్వాతంత్ర్యసాధన మార్గాలను పరిష్కరించాలి

బెంగాలు మాజీప్రధాని ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 30: బెంగాలు మాజీ ప్రధానియైన ఎ. కె. ఫజ్లుల్‌హక్కుగారు నేటిరోజున చేసిన ఒక ప్రకటనలో ఇలా తెలియజేశారు.

"దేశంలోని యావత్తు ముస్లిం రాజకీయ వర్గాల ప్రతినిధులన్ని ఏకత్ర సమావేశమై భారత స్వాతంత్ర్యాన్ని సంపాదించడానికి తగిన సవ్యమైన సాధనోపాయాలను నిర్ణయించవలసిన సమయమున్న, అంతతప్పనిసరి అవసరముండిగా గనక స్పష్టమయినట్టయితే, కడు పాకిస్థాన్ తాము సాధించుకోవలసిన సమయముకూడా ఆసన్నమయింది.

ఏమయినాసరే, పాకిస్థాన్ సమస్యగాని, దానిఅన్నకొక సమస్యగాని అసలు ప్రధానలక్ష్యమైనభారతస్వాతంత్ర్య సమస్యకు ముప్పు లేకుండా మాత్రం జాగ్రత్తగా చూచుకోవాలి. కాబట్టి అటువంటి మహాసభ నొకదానిని వెనువెంటనే తప్పకజ పించాలి భారతీయ ముస్లిములలో చిన్నా పెద్దా చూడకుండా అన్నివర్గాల ప్రతినిధులనూ ఆమహాసభకు ఆహ్వానించాలి ఇటువంటి మహాసభ నొకదానిని ఢిల్లీలో ఏర్పాటు చేయడానికి తాము పూనుకోగలరా తెలపమని కోరుతూ నేను డా. అన్సారీగారికి ఒక ఉత్తరం అప్పుడే వ్రాశాను కూడాను. ఆయన అందుకు అంగీకరించారా, లేదా, నేనే ఇందుకు పూనుకుంటాను. కలకత్తాలో సదరు సభ జరిపిస్తాను."

జిన్నాగారికే ఎక్కువ ప్రయోజనము కలిగెను

డా॥ జయకరు హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబరు 30: డా॥ ఎమ్. ఆర్. జయకరుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

గాంధి-జిన్నా సంభాషణలు విఫలమైనవి. ఇట్లు జరిగినందు కెవ్వరును ఆశ్చర్యపడరు. బ్రిటిష్‌వారి అధికారమును తొలగింపవలెనను ఏకైకవాంఛా ప్రపూరితుడై మహాత్ముడు ఎడతెగని ముస్లిమ్‌లీగ నాయకుడు లాహోరు తీర్మానమునకు అంగీకారము పొందవలెను ఏకైకోద్దేశ్యముతో రాజకీ మహాత్ముడు గావించిన సూచనలలో ఒక్కదానినైనను అంగీకరింపనిష్టపడకుండెను. ఈ కారణముచేత యిరువురికి రాజీ కుదురక పోలేదు. ఈ సంభాషణలలో నాయకులిరువురు కనబరచిన ఓర్పు అత్యంత శ్లాఘనీయము. ఈ సంభాషణలవల్ల యే మిళితము కలుగునో తెలిసికొన ప్రజలు ఆతురతతో వేచియుండిరి. ఉభయులు ఒక ఒడంబడికకు వచ్చుచున్నారను ఆశతో వారు వేచియుండిరి.

విభజనకు మహాత్ముని అంగీకారము

గాంధి-జిన్నాలమధ్య జరిగిన సంభాషణలను జాగ్రత్తగా చదివినయెడల లీగు నాయకుడు మహాత్మునికి వదలుకొన్నదాని కంటె జయననుండి ఎక్కువలాభం పొందనను భావము కలుగగలదు. మహాత్ముడు పొందిన లాభమొక్కటే; అది యేదన, లాహోరు తీర్మానమునకు జిన్నాగారు గావించిన వ్యాఖ్యాన ఫలితముగా నేర్పడ్డ రెండు జాతుల సిద్ధాంతమును మహాత్ముడు జయప్రదముగా ప్రతిఘటించెను. కాని లాహోరు తీర్మానముయొక్క అంతస్సారమును అంగీకరించునట్టి ఒక క్రొత్త ప్రణాళికను మహాత్ముడు సూచించుటచేత, అనగా భారతదేశమును మతముపై నాధారపడు రెండు స్వతంత్ర దేశములుగా విభజింపనంగీకరించుటచేత మహాత్ముని పక్షమున లాభము కంటె నష్టమే యెక్కువగా నున్నది. ఈ విభజన యిరువురు ప్రియ సోదరుల మధ్య జరుగుచున్నదా లేదా రాజీ విసిగివేసారిన శత్రువుల మధ్య జరుగుచున్నదా యను విషయముతో కార్యానర

4 పేజీ చూడుడు

జిన్నాతో సంభాషణ వృథా ప్రయాసకాదు

న్యూస్‌క్రానికల్ పత్రికావిలేఖరితో మహాత్ముని సంభాషణ

బొంబాయి, సెప్టెంబరు 30: న్యూస్‌క్రానికలు పత్రికాప్రతినిధితో గాంధిమహాత్ముడు యీ క్రిందివిధంగా అన్నాడు.

జిన్నాగారికి భారతదేశ స్వాతంత్ర్యం రావాలనే శ్రద్ధాసక్తి యెక్కువగా ఉన్నదని నాతో అన్నారు. కాని, ప్రస్తుతం ఆయనకు స్వరాజ్యంకంటె పాకిస్థానురావలెననే పట్టుదల యెక్కువగా వున్నట్లు నాకు కన్పిస్తోంది. బ్రిటిషు సామ్రాజ్యాధికారం మనమీద లేకుండాపోతే నే గాని మనకు స్వరాజ్యం రాదని నేను ఎప్పుడూ వాదిస్తూనే ఉన్నాను. మే మిద్దరం సంభాషణ విరమించి విడిపోయినప్పటికీ స్నేహభావంతోనే సెలవు తీసికొన్నాము. మేము సంభాషణలు జరుపడం వృథాప్రయాస కాదు. జిన్నాగారు చాలా సజ్జనుడని నాకు గట్టి నమ్మకం కలిగింది. మే మిద్దరం తిరిగి కలుసుకుంటూ మనే ఆనకుంటున్నాను. నే నెప్పుడూ భగవంతున్ని ప్రార్థిస్తూ ఉంటాను. మాకు ఉభయులకూ సమాధానం కలిగేటట్లుచెయ్యవలెనని ప్రార్థిస్తున్నాను. ఈ లోగా జనులు సందర్భ పరిస్థితులను బాగా అవగాహన చేసికొని ప్రశాంతిప్రాయముగ బాగా వెల్లడించి మనకు ఒత్తిడి కలుగజేయాలి.

హిందువులు మహమ్మదీయులు రెండు భిన్నజాతులవారనే సిద్ధాంతం నే నామోదించలేదు. అందువల్లనే ఆయనకూ నాకు అభిప్రాయం కలియలేదు. పరిమార్దుర్రాష్ట్రం, సింధురాష్ట్రం, పంజాబురాష్ట్రం, బెంగాల్, అస్సాం యివన్నీ కలిసి పాకిస్థాన్ అనే సంపూర్ణస్వతంత్రరాజ్యంగా పరిగణింపబడవలెననే సిద్ధాంతం నాటంటే అంగీకరించాలని జిన్నాగారు అన్నారు. ఆ ప్రాంతాలప్రజల అభిప్రాయ నిర్ణయంతో అవసరం లేదన్నారు. రాజాజీ సూచనలను జిన్నాగారు నిరాకరించారు.

ఇటువంటి అసహజమైన పద్ధతి నను సరించి భారతదేశాన్ని విభజిస్తే ప్రజలకు శాంతి సౌఖ్యములు గలుగుతాయని దుర్భ్రాంతి

4 వ పేజీ చూడుడు

పోలాండు ప్రధానసేనానిగ జెనరలు బోరు నియామకం

పోలిష్ జాతీయ స్వాతంత్ర్యకమిటీ ఖండన

లండన్, సెప్టెంబరు 30: లండనులోని పోలిష్‌ప్రభుత్వాధ్యక్షుడు ప్రధానసేనానియైన జనరలు సోస్‌కోవిస్కీగారిని యీవారం ఉదయం పిలిచి ప్రధానసేనాని ఉద్యోగమునుండి తక్షణమే తప్పించినట్లు తెలియజేసిరని రాయిటరు రాజ్యాంగ విలేఖరి తెలుపుచున్నాడు

లే॥ జనరల్ టాడ్యూజ్ కొమొరోవిస్కి (జనరలు బోర్)గారిని ఆపదవికి నియమించినట్లు అధ్యక్షుని తాకీదు ప్రకటించెను. జనరలు బోర్‌గారు ఎంత శీఘ్రంలో పదవిని స్వీకరింపగలిగెదరో అప్పటికి పనిలో చేయుతారు. అంతవరకు ప్రభుత్వాధ్యక్షుడే సర్వసేనాని పనులను కూడా నిర్వహించుచుండును. జనరలు సోస్‌కోవిస్కీగారు రష్యనులకు అభిమానస్థుడు కాకపోవుటవల్ల రష్యాతో మైత్రి కలిగియుండాలనే పోలిష్ ప్రధానియం. మికోలాజిక్‌గారు యీ విధముగా ప్రధానసేనానిని మార్చిరి.

పోలిష్ జాతీయ కమిటీ అధ్యక్షుని ప్రాతికూల్యం

మాస్కో, సెప్టెంబరు 30: రష్యా సెలవొల్పిన పోలిష్ జాతీయస్వాతంత్ర్య కమిటీ అధ్యక్షుడు ఎడ్వర్డు మోరావిస్కీగారు పత్రికాప్రతినిధుల సభలో యిలా చెప్పిరి. వార్సాలోని బోర్ సేనాని కాలు పట్టి పక్షంకాలేకపోయినా తిరుగుబాటు లేవదీసి మహాపరాధం చేశాడు. అక్కడి పోలిష్ జాతీయ కమిటీవారికి దొరికితే ఆసేనానికి అతనిపై యీ కమిటీవారు విచారణ జరిపి శిక్షింపగలరు. పోలిష్ జాతీయకమిటీకి లండనులోని పోలిష్ ప్రభుత్వానికి గల విభేదాలను అతడు విమర్శిస్తూ లండన్‌లోని పోలిష్ ప్రభుత్వం యింకా 1935 ప్రభుత్వ విధానమే కావాలని అంటే ఉన్నదనిన్నీ తమ కమిటీ జనరలు జెమెర్స్కి సర్వసేనానిగా నుండడము 1935 రాజ్యాంగవిధానం మాని 1921 విధానం అనుసరించాలని కోరుచున్నదనిన్నీ తెలియజేసెను వార్సాలో అకాలతిరుగుబాటు లేవదీసిననే దానికి లండనులోని కొందరు పోలిష్ అధికారులుకూడా బాధ్యులుగా నుండవచ్చును. అయితే ఆ విషయమై సరియైన ఆధారాలు యింకా తమవద్దలేవని వారు నడిగిరి. ఈవిషయములను పోలిష్ జాతీయ పోలిష్ కమిటీ మాస్కో ప్రభుత్వంతో ఆలోచించును.

రాయిటర్

హోమ్యోపతిక్
గ్లాబ్యూల్స్
భారత్ హోమ్యో ఫార్మశీ
పోస్టు బాక్సు-88. లక్ష్మీశ
ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా కోర్టులో
O. P. 116/44

పిటీషనరు:—మందలపర్తి వెంకటచలపతి రావు.

రస్పాండెంటు:—ఆమూరి హరిసోదరి.

లేటు ఆమూరి వెంకటేశంగారి మైనరు కుమార్తె వెంకటకృష్ణారావు తాలూకా ఆస్తులకు గార్డియనును అప్పాయింటుచేయమని పిటీషను బాధలు కౌబరి 30-10-44 తేదికి వాయిదా అయివున్నది. యిందుకు ఆక్షేపణలున్నవారు సదరు తేదీవుదయం 10 లకు కోర్టుకు హాజరయి తెలియపరుచుకోవలెను.

తాడిమేటి సూర్యప్రకాశరావు,
బి. ఏ, పిటీషనరతరఫున్యాయవాది.
ఏలూరు, 29-9-44.

అస్త్రకమునకు

ఉపయోగింపబడిన ఎలెక్ట్రికు జనరేటరు, ఇంజను.

బెల్లిస్ అండ్ మార్కం పెట్రోల్-పారఫిన్ ఇంజను - 10 బి. హెచ్. పి. 4 స్ట్రోకు, 600 ఆర్. పి. యం., వర్టికల్ టైపు ట్విన్ సిలెండరు, బక 6 కె.వి.ఎ. జనరేటరు, డి. సి. జనరేటరు, ఇతరభాగములతో అమర్చబడి అమ్మకమునకున్నది.

పూర్తి వివరములకు, తనిఖీకి డైరీ ఫార్మింగు డెవలెప్‌మెంటు ఆఫీసరు, బల్లారి పోస్టు అని వ్రాయగోరెదము

మద్రాసు, 21-9 1944 } (సం.) బి. విశ్వనాథ్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్.

FERRADAGEN
విటమిన్స్ ఎ, బి, సి, డి, లున్నూ, కాల్షియమ్, పొటాషియమ్, మెగ్నీషియమ్ మొదలగు ఖనిజలవణములతో చేరి, బలకరమైన మాల్టుతో తయారు చేయబడి, రుచివంతమై, పుష్టినిచ్చు తేనెతో చేర్చబడిన టానిక్ అయి యున్నది.
ఇది నీరసముగాను, బలహీనముగాను ఉన్నవారికి, మిక్కిలి పాలిపోయిన వారందరికి, త్వరలో ఆరోగ్యము కలుగజేయును. పిల్లలకు, పెద్దలకు మిక్కిలి ఉపయోగకరమైనది.
ది ఈస్టర్న్ డ్రగ్ కంపెనీ,
మచిలీపట్నము.

డంబర్టను ఓక్సుసభ

చైనా రాయబారులతో సంప్రదింపులు ప్రారంభం

వాషింగ్టను, సెప్టెంబరు 30: యుద్ధానంతర ప్రపంచభద్రతా సంస్థకుగాను డంబర్టన్ ఓక్సులో సమావేశమైన బ్రిటను అమెరికా రష్యా ప్రతినిధివర్గాల సంభాషణలను గురించి నివేదనయు, శాంతిరక్షణకై ఏర్పరచవలసిన సంస్థ కార్యనిర్వాహక విధానము గూర్చి ఈయూడు రాజ్యముల ప్రతినిధులకు ముఖ్యాభిప్రాయములందు ఏకాభిప్రాయము కుదిరినదనియు ప్రకటింపబడినది

నిన్నటివండి బ్రిటను అమెరికా చైనా ప్రతినిధుల సంభాషణలు ప్రారంభమైనవి. చైనా ప్రతినిధి వర్గానికి డా. వెల్లింగుటను కూగారు నాయకుడుగనున్నాడు.

అర్జెంటినాకు రూజువెల్టు హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబరు 29:

అర్జెంటినా దేశం అమెరికాలోని ఇతర రాజ్యాల సమూహంలో చేరకుండా అమెరికా కొనసాగు విధానమును భంగపరిచి యున్నదనుకు రూజువెల్టు ఆక్షేపించు యీవారం పత్రికా ప్రతినిధులసభలో ఆగ్రహం వెలిబుచ్చెను. అర్జెంటినాలో నాజీ పక్షపు అభిమానం హెచ్చుచున్న విషయం తెలియనుచున్నది. ఆ ప్రభుత్వం నాజీపక్షమును ఎక్కువగా ఆదరణలో పెట్టుచున్నది ఈపద్ధతిని ఆదేశం తప్పక మార్చుకోవలెనని రూజువెల్టు హెచ్చరించెను.

రాయిటర్

జెరూసలెంలో కర్ఫ్యూ ఉత్తరువు

జెరూసలెం, సెప్టెంబరు 30: నిన్నటిదినం ఉదయం విప్లవ వర్గములకు చేరినవారు బ్రిటిషు పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు పి. జె. విల్కిన్‌సగారిని హఠాత్తుగ ఎదిలించి తుపాకితో కాల్చి చంపిరి. వీరు పోలీసు కొర్యాల్లలయందుకి పోవుచుండగ సెంటుపాల్సు రోడ్డులో కట్టపగలు చంపబడిరి. హత్యజరుగగనే ఈ ప్రదేశంలోన్న వారెవ్వరు ఇల్లువదలి వెలుపలికి రాకూడదని పోలీసువారు ఉత్తరువులు ప్రకటించిరి. ఈ ఉత్తరువు రాత్రిపూటయందే కాక పగటిపూట కూడ అమలునందు చేయబడియున్నది. నేటిదినం కూడ ఈ ప్రదేశంలో యెవ్వరు ఇల్లు వదలి వెలుపలికి రాలేదు

ఇంగ్లాండుకు భారతదేశపు శాస్త్రిజ్ఞులు

కలకత్తా, సెప్టెంబరు 30: శాస్త్ర పరిశోధన విషయమున బ్రిటను ఇండియా సంబంధములను పరస్పరము వృద్ధిచేయ 7 మంది భారత శాస్త్రిజ్ఞులను బ్రిటిషు ప్రభుత్వంవారు ఇంగ్లండుకు ఆహ్వానించియుండిరి. ఆ ఆహ్వానాన్ని అంగీకరించిన సర్ జే. సి. ఘోష్, ప్రొఫసరు ముఖర్జి, ప్రొఫసరు మిత్రగార్లు నేడు కలకత్తానుండి ఢిల్లీకి ప్రయాణమై రేపు ఢిల్లీనుండి ఇంగ్లాండుకు వెళ్లెదరు. ఆహ్వానింపబడిన వారిలో మరొకరగు డాక్టరు మేఘనందుసాగారు ఒకవత్సరమునకు ఇంగ్లాండుకు ప్రయాణమగుయ్యెదరని తెలియుచున్నది

ఇంగ్లాండుపై రెక్కల బాంబులు

లండన్, సెప్టెంబరు 30: నేటిదినం ఉదయం దక్షిణఇంగ్లాండు లండను ప్రాంతాలపై కొన్ని రెక్కల బాంబులను జర్మనులు ప్రయోగించిరని యు, ఆస్తినష్టం జనష్టం జరిగినదనియు ప్రకటింపబడినది.

ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాలు

ఢిల్లీ, సెప్టెంబరు 29: కేంద్రప్రభుత్వం, ఇండియాయంత్రిగారి సహాయముల దున్న ఉద్యోగులకు కరవుభత్యాలు ఈసంవత్సరం జులయి 1 వ తేదీనుండి యీ దిగువ తీతి మార్చబడినవి. గజిటెడు ఉద్యోగులలో రూ 1000 వరకు జీతంగల వారికి రూ 10 చొప్పున రూ 50 లకు తక్కువ కాకుండా యివ్వబడును. రూ 150 లోగా నెలజీతంగల అవివాహితులకు ఉద్యోగులకు నూటికి 5 చొప్పున రూ 30 లకు తక్కువ కాకుండా యివ్వబడును.

నాగుజిటెడు సిబ్బందులు ఉద్యోగులకు యిచ్చుచున్న కరవుభత్యాలుకాని, జీతంలో నూటికి 10 చొప్పున యుద్ధం అలవెన్సుగాని ఏది ఎక్కువయితే అది యివ్వబడును ఈ భత్యాలన్ని యుద్ధ ఉన్నతి కొరకు యివ్వబడును.

రాష్ట్ర ప్రభుత్వాలు సూచన కరవుభత్యాల్ని స్వీకరించు నూరస్తారని తెలియుచున్నది. (ఆ. ప్రె.)

బీడి ఆకులపై సినిమా నోటీసులు

కలకత్తా, సెప్టెంబరు 30: బీడీ ఆకుల (పన్నీరనండి పన్నీరు) ను ఒకే సైజుకు కత్తిరించి వీటిపై నలిసింతో ఇచ్చట సినిమా నోటీసులు ముద్రచేయబడుచున్నవి. కాకినాడ కరువు నలసినీమాయజమాలు ఈపని చేయుచున్నారు.

అంతిమ యుద్ధానికి సోవియటు సన్నాహాలు

జర్మనీ బాహ్య రక్షణల విచ్ఛేదానికి వ్యూహం

మాస్కో, సెప్టెంబరు 30: రాయిటరు ప్రత్యేక విలేఖరి యిలా వ్రాస్తున్నాడు:- తూర్పు రంగంలో బ్రహ్మాండమైన అంతిమ యుద్ధానికు గాను సోవియటు సేనలు అయత్నమగు మన్నవి. కొత్త డివిజనులు యుద్ధరంగానికి విరివిగా వస్తున్నయి. జర్మనీ ముందుగా నుండే తుది శత్రు రక్షణలపై చావు దెబ్బ కొట్టటానికి రష్యన్ సేనానులు వ్యూహం ఆలోచించి నిర్ణయించుకొనియున్నారు. ఈ మహా యుద్ధం యెప్పుడు ప్రారంభమగునని గాని, పోరాటంయొక్క యీ ఆఖరు దశ కొన్నివారాలే జరుగునా లేక నెలలపాటు జరుగునా లేదా 1945 spell లోకూడా సాగునా యనే విషయాలు యివమిద్ధమని చెప్పసాధ్యంకాకున్నది. అయితే బాల్టిక్ ప్రదేశాలనుండి జర్మను పైన్యాలను తరిమివేయడం కొర్చేతియనులపై ముట్టడులు తీవ్రతావడంపల్ల జర్మనుబలాలకు ప్రతికూల పరిస్థితులేర్పడి సోవియట్ల భారీ విజృంభణలు ఎప్పుడు ప్రారంభమగునో యని వారు భయపడుచున్నారు. సోవియట్లు జర్మనీపై సాగింపఉద్దేశించియున్న యీ భారీవిజృంభణకు బాల్టిక్ బాల్కన్ రంగాలలోను, వార్సా పద్దను జరుగుచున్న పోరాటాలు ఉపక్రమణ నర్యలుగా మాత్రమే ఎంచవలసి యున్నది.

జెకోస్లావకియా రంగంలో యుద్ధాలు

జెకోస్లావకియా రంగంలో సోవియటు బలాలు అత్యంత సాహసంతో కొండల మీద యుద్ధం చేస్తున్నారు కొండలలోని పెద్దపెద్ద గుండ్రాళ్లు రోడ్లమీదికి పడుచున్నవి.

హంగ్రీలో మంటలు

సోవియటు ఫిరంగులు ఎడతెగకుండా ప్రేలుచూ విస్తులానది ఆవలగట్టులోని జర్మన్ రక్షణలను ధ్వంసం చేస్తున్నవి పోలెండు ముఖ్యపట్టణం యిరికొ మండుచున్నవి. జర్మనులు వార్సాలోని ఉన్నత భవనాలనుండి మరఫిరంగులను విస్తులా ఆవలనుండే రష్యనుల మీదికి కాల్చుచున్నారు. ఫిరంగినుండ్లే చేప్రాగా పట్టణాన్ని నేలమట్టం చేయుటకు జర్మనులు యత్నిస్తున్నారు. అక్కడిజనులు గుండ్లదెబ్బలను తప్పించుకొనుట అతికష్టంగా నున్నవి. శత్రుఫిరంగిగుండ్లకు వెరచి ప్రజలు తమ చనిపోయినబంధువుల శవాలను తమయిండ్ల ఆవరణలలోనే పాతివేయుచున్నారు.

యుగోస్లావియా ప్రవేశం

మాస్కో, సెప్టెంబరు 30: సోవియటు సేనలు యుగోస్లావియాను ప్రవేశించాయని శనివారం రాత్రి సోవియటు ప్రకటన వెల్లడించెను.

హంగరీపట్టణం ఆక్రమణ

హంగరీ సరిహద్దులోగా అయిదు మైళ్ల దూరమునన్నూల అను హంగరీ పట్టణమును రుమేనియా సేనలు పట్టుకొన్నవని రుమేనియన్ ప్రకటన దెలిపినది. జోలోనాకు నుండి బుడాపెస్టుకు వెళ్లే రైలుమార్గాన గల జాబా అను ప్రధాన రైల్వే జంక్షనుకు యీపట్టణం 15 మైళ్ల దూరంలో నున్నది.

జర్మనులచే బరాడామారే పునరాక్రమణ

నిన్న ట్రాన్సిల్వేనియాలో రుమేనియనులు పట్టుకొన్న బరాడామారే అను పట్టణమును తిరిగి జర్మనులు ఆక్రమించుకొన్నారని జర్మన్ ప్రకటన దెలుపుచున్నది. (రాయిటరు)

నిజ్మిగెన్ పునరాక్రమణకు జర్మనుల విఫల యత్నం

లండన్, సెప్టెంబరు 30: నిజ్మిగెన్ సమీపంలో జర్మన్ సేనలు జరిపిన ఎదురుదాడులన్నిటినీ తరిమివేయడమైనదని జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. నిజ్మిగెన్‌కు ఉత్తరంగా బెల్ట్ పట్టణంవద్దకూడా శత్రు ఎదురుదాడులు పనిచరలేదు. నిజ్మిగెన్ స్థిరంగా బ్రిటిష్ సేనల అధీనంలోనే వున్నది. దీన్ని పునరాక్రమించుకోవాలని జర్మనులు బహు ప్రయత్నిస్తున్నారని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. మార్టల్ హుంట్‌గోమెరీ సేనలు స్థబ్బుగా పోరాటం సాగిస్తున్నవి.

హెర్టోగెన్‌బాస్ పట్టణంవైపు ప్రయాణిస్తున్న మిత్రసేన పట్టణానికి 4 మైళ్ల దూరంలో చేరినదని కూడా ఐసెన్‌హోవర్ కార్యాలయప్రకటన తెలుపుచున్నది.

నిజ్మిగెన్ ప్రాంతంలోని బెమెల్‌వద్ద జరిగిన జర్మన్ ఎదురుదాడిని బ్రిటిషు సేనలు అరికట్టినవని ద్వితీయపైన్యంతో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. బెస్ట్ పట్టణం ఇప్పటికీ మిత్రసేనల చేతులలోనే వున్నది: దానిపై జర్మనులు మైలదూరంనుంచి అగ్నివర్షం కురిపిస్తున్నారు

రైన్‌స్వాల్డ్ అడవిలో భయంకర సంఘర్షణ సాగుతున్నది.

అమెరికన్ పారాషూట్ దళాలు, బ్రిటిష్ కవచదళాలు కలసి నిజ్మిగెన్‌కు తూర్పుగా ఎదురుదెబ్బ తీసినవి. ఇక్కడ జర్మనులకు మొదట స్థానికవిజయం లభ్యమైనది.

మ్యూస్ - వాల్‌నదుల సంగమ స్థానంలో జనరల్ డింప్సీ సేనలు తమ స్థావరాన్ని కొత్తగా 14 మైళ్లు విస్తరింపచేసుకున్నవి.

జర్మన్ ప్రకటన

హాలెండులో మిత్రసేనలబలత్తికి ఎక్కువగానే వున్నదని జర్మన్ ప్రకటన తెలుపుచున్నది. ఆంట్వెర్ప్ - టర్న్‌హౌట్ కాల్వపైగా తోసుకు రావడానికి ప్రయత్నిస్తున్న మిత్రసేనలను జర్మనులు దెబ్బతీస్తు, దెబ్బ కొనుచూ ప్రతిఘటిస్తున్నారట. టర్న్‌హౌట్‌కు వాయవ్యంగా వున్న బ్రిజ్జిహెడ్‌ను విస్తరింపజేసుకోడానికి కూడా మిత్రసేనలు ప్రయత్నిస్తున్నవి.

మెర్టస్లోపై ఆక్రమణ

టర్న్‌హౌట్‌కు వాయవ్యంగా 5 మైళ్లలో ఉన్న మెర్టస్లోపై పట్టణాన్ని బ్రిటిష్ కాల్వాలదళాలు పట్టుకున్నవి. ఇది కాల్వవాటి పట్టిన మిత్రసేన సాధించిన విజయం.

డోవర్‌కు అగ్నివర్షభీతితొలగింది

ప్రజలసంతోషం

డోవర్, సెప్టెంబరు 30: డోవర్ పట్టణానికి శత్రు అగ్నివర్ష భీతితొలగిపోయిందని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు పట్టణంలో బాడ్ స్పీకర్ల ద్వారా ఇలా చాటింపారు. "ఇంగ్లీషుఛానెల్‌కు ఆవలవున్న బాడ ఫిరంగులన్నీ మిత్రపక్షమైనవనే వార్త డోవర్ మేయర్‌కు వచ్చింది." గత మాసంలో జర్మనులు భయంకరంగా ఫిరంగివర్షం కురిపించారు. పోస్తున్నప్పుడు అనేకమంది ప్రజలు కొండపాలలోకి వెళ్లి దాక్కున్నారు- ఈవార్త వారి చెవులకూడా చేరాక. పట్టణం హర్షాతిశయంలో ప్రతిధ్వనిస్తున్నది.

డోవర్‌లోవున్న 11,400 భవనాలలో 10,000 కు పైగా శత్రుకొల్పర్ల దెబ్బ తిన్నది. 1000 పూర్తిగా నాశనమైనవి.

ఇటలీలో మిత్రపురోగమనం

లండన్, సెప్టెంబరు 30: గాతిక్ దుర్గశ్రేణి పరిష్కారంగా ధ్వంసమైనదనియు, మిత్రసేనలు బోలోనా వైపు పురోగమిస్తున్నాయనియు తెలుపబడుచున్నది. గాతిక్ శ్రేణి తూర్పుభాగంలో కడపటి కొండనుండి జర్మనులు వెడలగొట్టబడిరి. మిత్రపురోగమనం అతివేగంతో సాగుచున్నది.

శీతకాలం బాధ

ఇటలీలో జనరలు అలెగ్జాండరు సేనలకు రెండోవత్సరం శీతకాలం బాధలు యిటీవల కొన్నాళ్లనుండి ప్రారంభమైనవని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి దెలుపుచున్నాడు.

భారతీయ డివిజను నష్టాలు

1940 సంవత్సరమునుండి ధాదాపు ఎడతెగకుండా ఇటలీలో పోరాడుచున్న భారతీయ నాల్గవ డివిజనులో 25 వేల పైనికులు నష్టమైనట్లు యీ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈడివిజనువారు 1లక్షకుపైగా శత్రుసైనికులను ఖైదీలుగా పట్టుకొన్నారనియు అనేకమందిని చంపారని కూడా యీ విలేఖరి దెలిపాడు రాయిటర్

మరి 2 పాలాదీవులలో అమెరికను సేనలు

వాషింగ్టన్, సెప్టెంబరు 30: పాలాదీవుల సమూహానికి చెందిన మరి రెండు దీవులపై అమెరికా నౌకాబలాలు దండెత్తెనని అడ్మిరలు నిమిట్జు కార్యాలయ ప్రకటన దెలుపుచున్నది

ఆదీవులపేర్లు నోర్సుబస్, కొంగారా నౌకాఫిరంగుల గుండ్లవర్షమును ఆడగా జేసుకొని అమెరికనులు యీ దీవులలో దిగారు. కొద్ది శత్రుప్రతిఘటనను జయించి వేశారు. నోర్సుబస్ అను దీని పూర్తిగా అమెరికను వశమైనది.

శత్రునావలపై దెబ్బలు

న్యూగినీ, సెప్టెంబరు 30: 17 చిన్న జపాను నావలు పడవలు, నైరతి పెసిఫికులో విమానదాడుల మూలాన మునబడటమో లేక నష్టపరుచుటయో జరిగెనని నేటి అధికార ప్రకటన దెలిపెను.

ఏ. ఆర్. పి. ఉద్యోగుల కేసు

మదరాసు, సెప్టెంబరు 29: చెనుక ఏ. ఆర్. పి. చీఫ్ వార్డెన్‌గా నుండిన యస్ కృష్ణన్ మున్నగు వారి మీద కేసును యీదినం రాజధాని ప్రధానమేజిస్ట్రేటు ఉస్మాను ఆలీగారు విచారణకు తీసుకొన్నారు. నలుగ స్టాప్ ఆఫీసరుగారు, యిపుడు ఏ. ఆర్. పి. అసిస్టెంటు వార్డెనుగనున్న బైరాంసాగారిని క్రాసు ప్రాసిక్యూటరు గోవిందమీనన్‌గారు సాక్షిగా విచారించిరి. శ్రీకృష్ణశెట్టిగారి వత్తిడివల్ల అనేక స్టాప్ ఆఫీసర్లు శేషనాథరావు సస్పెండుచేసిన నెయ్యిని కొంటూయుండే వారనన్నీ తరువాత ఆ నెయ్యి బాగాలేదని గుర్తించుచుండిరనియు, తాను మాత్రము ఎవరెంత వత్తిడి చేసినప్పటికీ ఆ నెయ్యి ఎన్నడూ కొనలేదనియు బైరాంసాగారు తన సాక్ష్యములో చెప్పిరి. కేసు మిగత విచారణ అక్టోబరు 5 వ తేదీకి వాయిదా వేయబడెను.

ప్రార్థనలు - అన్నదానం

మహాత్ముని జన్మోత్సవ సందర్భమున 'మదరాసు మానవసేవా సంఘం' (140, కచ్చేరిరోడ్డు, మైలాపూరు) వారు దేవాలయములలో ప్రార్థనలు, ఆస్పత్రులను రోగులకు, వికలాంగులకు పౌకర్యములు కలుపజేయుట గజీయు ఏర్పాటు చేయుచున్నారు

కొన్నిచోట్ల మిత్రసేన చొచ్చుకపోయిందనూ. ఇక జర్మనులు ఇక్కడ ఎంతో కాలం నిలచిపోవడలేరు. 10 వేల మంది పౌరులు పట్టణంనుంచి ఖాళీచేశారు. ఇంకా 20 వేలమంది ఖాళీచేయవచ్చు. 24 గంటల విరామం అయిలోపున్నంతసేపు, జర్మన్ సేనలు కవచియన్ సేనలు అభిముఖంగా నిలుచువున్నవేగాని కాల్పులు జరుపలేదు.

యువతీయువకులకు

అనలైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒకపెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక పెట్టెదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్బ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్బ్స్ సైట్ పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.
ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైనాబజారురోడ్డు, మద్రాసు

దాచిపెట్టుట, అధిక లాభములు పొందుట నివారింపబడుట

కొనుగోలుదారులకు యిదిగో రక్షణము

సెక్షన్ 10,

ఏడీలరుఅయినా నగదుమెమో యిచ్చుటకు నిరాకరించినట్లయితే అతడు నేరముచేసినవాడగుచున్నాడు.

నగదుమెమో యిచ్చుటకు నిరాకరించినందుకు శేలములో ఒకడీలరు 1944 జులైలో రెండునెలలు విడిఖైదుశిక్ష రు 100 ల జుల్మానాయన్నూ, జుల్మానా చెల్లించనిచో అదనముగా మరి రెండువారములు విడిఖయిదుశిక్ష విధింపబడెను.

సెక్షన్ 11.

సెంట్రల్ గవర్నమెంటువారు గరిష్ఠధరలు నిర్ణయించిన వస్తువులకు ఖరీదులు వేసి ధరలజాబితా దుకాణమువద్ద అంటించకపోయినయెడల, అతడు నేరముచేసినవాడగుచున్నాడు.

సిగరెట్ల ధరలజాబితా ప్రదర్శించనందులకుగాను పొన్నానిలో ఒక సిగరెట్ డీలరు, 1944 ఆగస్టులో రు 50/-ల జుల్మానావిధింపబడి, జుల్మానా చెల్లింపకపోతే, ఒకనెల కఠినశిక్ష విధింపబడెను.

అటువంటి నేరములు రూపుమాపుటకు తోడ్పడి మీరు ప్రయోజనము పొందండి. జిల్లాలలో కమర్షియల్ టాక్సు ఆఫీసర్లును, మద్రాసులో స్పెషల్ అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసర్లును అట్టి నేరముల భోగట్టాను సంతోషపూర్వకముగా తీసికుందురు.

ప్రజలు కోరు చౌకబేరము

పత్రి చీట్ల పేకలు

ప్రజలు కోరడమే కాదు...వారికి అవసరంగూడ. వారు తప్పకుండ తీసుకుంటారు. మీరు వాటిని ప్రజలకు అమ్మకపోతే, మరియొకరు అమ్ముతారు. అందువల్ల పత్రి చీట్ల పేకలను యెందుకు స్టాకులో పెట్టుకొనగూడదు.

గవర్నమెంటు కంట్రోలు ధరలు

రీగల్ 1551 బ్రాండు	పేక 1-కి	రు. 2 0 0
సూపర్ 1441 ,,	,, ,,	రు. 1 10 0
విండ్సర్ 1661 ,,	,, ,,	రు. 1 8 0
పీకాక్ 815 ,,	,, ,,	రు. 1 0 0

ఇంకా అనేక యితర రకాలు కలవు.

సోల్ యిండియాకు సోల్ యేజంట్లు:

విజయ కార్పొరేషన్, లక్ష్మి బిల్డింగు,
సర్ ఫిరోజిషా మెహతారోడ్, బొంబాయి.

లోకల్ యేజంట్లు:
విజయ కార్పొరేషన్,
117, ఆర్మీనియనువీధి, జి. టి. మదరాసు.

కొచ్చిన్ యేజంట్లు:
ఓరియంటల్ స్టోర్సు,
మట్టంచెరి, కొచ్చిన్.

కోయంబత్తూరు యేజంట్లు:
నేషనల్ కెమికల్ & యి ఇండస్ట్రీస్,
కొచ్చిన్‌హౌస్, కాక్సుస్ట్రీటు, కోయంబత్తూరు.

బెంగుళూరు యేజంట్లు:
ఓవర్‌సీస్ ట్రేడింగ్ కార్పొరేషన్,
33, కబాన్ పాలయం, బెంగుళూరు సిటీ.



పేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0
ఆయుర్వేదధామణ, పెటూరి నాగుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము నవధరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపుచెడల వాల్యూలు మేమే భరించి పుస్తకము పంపుదుము. పరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వక్కసంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీ యొక్క అడ్రసు, ఏకోవక పుష్పయొక్క పేరూ వ్రాసిపంపండి. అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా సంపాదించుకోవలెను, దిన వృద్ధి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీసుతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలలో సాఫల్యమూ, పెండ్లి, ధూమాలేక ఆస్తిపరుల సుఖము, ఎవరితో నైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవస్తువుగా నైనా ధన ప్రాప్తి మొదలైన విషయాలను మీ కార్డు చేరిన తేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లే వాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్ష ఫలమును వ్రాసి కేవలం ఒక్క రూపాయి పానలకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందుకల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షలవనే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగ ఆరితేరినవారమైదీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మను డబ్బు వాపసుచేస్తాం. 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు! యెమెరి వాడుకదారులందరికి

"అలిరాక్స్" సింథెటిక్ యెమెరీ "అలిరాక్స్" నరిమైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది యెమెరి తరగతి యిండియన్ ప్రాడక్టు. బరేళములనుండి విడుదలచేయబడిన ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కానున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర వివరములకు: "అలిరాక్స్" ఇండియన్ యెమెరీకన్నను మిక్కిలి స్వేచ్ఛనిచ్చునది.

"అలిరాక్స్" ఇండియానగర్న సెంటు నమ్మకం డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. నదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును వైమానికశాఖవారికిని సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

మితవ్యయమునకు శత్రువులు



బడితెనుపయోగించువాడు

బట్టలను వుతుకుటలో అనాదినుండి వచ్చుచున్న విచిత్రవిధానము, బహుశః ఆటవికులకాలమునుండి—అప్పటి అభిప్రాయము ననుసరించి, దేనినైనా ఎంత గట్టిగా బాదితే అంత ఫలితం లభిస్తుందని! కాని బట్టలు ఆటుకంటి మోటవాడికమునకు నిలవవు. త్వరలో చినిగిపోవును. ఈ క్రింది విధముల ననుసరించినచో ఎక్కువ మితవ్యయములో మరియు పరిశుభ్రముగా ఉతుకుకొనుట వీలగును. దుస్తుల జీవిత కాలము తగ్గించుట ఏల?

దుస్తులను చేతిపిటియందు నానవెట్టవలెను. ఇట్లు చేయుటవలన వాటి నంటియున్న మరికి వదలును.



501 సబ్బును రాపందినంతమట్టుకు మాత్రము చేతిగా పట్టియుండు. ఇట్లు చేయుటవలన సబ్బు వృథాకాకుండ దుస్తులు పాడవకుండ పని జరుగును.



తరువాత పరిశుభ్రమైన నీటిలో ముంచి సబ్బంతయు పోవువరకు కడుగుడు. మీరు సగర్వముగా ధరించుటకు పరిశుభ్రమైన తెల్లని దుస్తులను పొందెదరు.

501

బట్టల సబ్బులు

A TATA PRODUCT టాంకో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు, - సికింద్రాబాదు.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమి



తెలుగుకీర్తనల ముద్రణ

కాకినాడ గాయకసభ తీర్మానం

(మానిలేఖరుల నద్దనుండి)

కాకినాడ, సెప్టెంబరు 28: ఈ యూరి శ్రీ సరస్వతీ గానసభల యాజమాన్యమున జరిగిన గాయకమహాసభకు గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యగారు అధ్యక్షులవహించిరి. ఈ క్రింది తీర్మానములు గావింపబడెను.

కర్ణాటకసంగీతమును గురించి తమిళ ఆకాశసంఘం మొదలగువారి ప్రచారమునలన త్యాగరాజాది తెలుగుగేయములకు దక్షిణదేశమున వ్యాప్తి తగ్గగలదనియు, ప్రస్తుతము అచట బహుశః వ్యాప్తిలో నున్న తెలుగుగేయములు తదితర గ్రంథములు క్రమముగా మరుగు చెందవచ్చునని యును, భవిష్యత్తే సాధ్యమగునంత త్వరలో నాయా దేశములందు వ్యాప్తిలో నున్న లక్ష్యలక్షణములకు సంబంధించిన శ్రీ త్యాగరాజాది మహానుభావుల కీర్తనాదికముల నన్నిటిని సక్రమపద్ధతులతో సంగ్రహించి తెల్పి ముద్రింపచేయుటకు ఒక సంగీత విద్వత్సమితిని నియమించు బత్యవసరమని యీ సభవారు తీర్మానించుచున్నారు. ఆ సంఘమువారు తమ విగళనము క్రమముగా నెరవేర్చగలందుటకు తగిన ద్రవ్యసహాయము ఒనర్చుట దేశీయ విద్యాభిమానుల కెల్లరకును విధ్యుక్తధర్మమని విద్యాభిమానులగు శ్రీమంతుల నెల్లరను యీ సభవారు కోరుచున్నారు.

ఈ సమితి సభ్యులుగ ఈ క్రిందివారు ఎన్నుకోబడిరి.

1. శ్రీ దిల్లి బి. సూర్యనారాయణ మూర్తి నాయుడుగారు, 2. శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు, 3. వింజ. నరసింహాచార్యులు గారు, 4 పారుపల్లి రామకృష్ణయ్యపంతులుగారు, 5 ప్రొఫెసరు వ్వారం వెంకటస్వామి నాయుడుగారు, 6. వి. వీరయ్యచౌదరిగారు, 7 పొ. రామచంద్రరావుగారు, 8 శ్రీ జగన్నాథవర్మ దేవు, లెక్కలిరాజు గారు ఇంకను ఇకరులను చేర్చుకొనుటకు కార్యదర్శికి అధికార మివ్వడమైనది.

తిరుమల బ్రహ్మోత్సవము

తిరుపతి, సెప్టెంబరు 29: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వాములవారి బ్రహ్మోత్సవము 20 వ తేది ప్రారంభమై నిన్నటినదియు పూర్తియైనది. ప్రభుత్వమువారున్ను, వైస్రాయ్ అధికారులున్ను తిరుపతి ప్రయాణాన్ని నిషేధించినను అనేకులు పుత్సవమునకు వచ్చియుండిరి. ఈ సంవత్సరము యాత్రికులకు అనేక సౌకర్యములు అధికారులు కలుగచేసిరి. దేవస్థాన కమిషనర్ దివాన్ బహదూర్ బండి శ్రీ వెంకట హరి రావునాయుడుగారు స్వయంగా యాత్రికులయొక్క సౌకర్యములను గూర్చి శ్రద్ధ వహించిరి. దేవుని దర్శనముకొరకు యేర్పరచిన "క్యూ" విధానం చాల సౌకర్యంగా యుండినది. ఉత్సవము జయప్రదంగా జరిగించినందులకు వానలేనికూడ ఒక ముఖ్యకారణం. తిరుపతి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా నైన శ్రీ రామయ్య నాయుడుగారుకూడ యాత్రికులకు దేవుని దర్శనవిషయంలో శ్రద్ధవహించి పనిచేసిరి.

ఎప్పటివలెకాక ఈసంవత్సరం ఆంధ్రదేశంలో ప్రఖ్యాతి గాంచిన నాదస్వర విద్వాంసుడు శ్రీ పిచ్చయ్య సోదరులు 10 రోజులు కచ్చేరి చేసిరి.

శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారికి సన్మానం

గుంటూరు, సెప్టంబరు 29: శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారిని 1944 నవంబరులో సన్మానించడానికి, వారికి రు. 1116/-లు సమర్పించడానికి సాహిత్యాభిమానులూ, సంస్కార ప్రియులూ, దేశభక్తులూ అందరు సంపూర్ణ సానుభూతి సహకారాలను అర్థిస్తున్నాం. మన కళావేత్తలూ, కావ్యకర్తలూ - మన మహాపురుషుణ్ణి సన్మానించడంలోను, బహుమానించడంలోను మీ కర్తవ్యాన్ని మీరు నిర్వర్తి చగలరని ఆశిస్తున్నాం. ఉత్తర ప్రత్యుత్తరములు కార్యదర్శి వేద "కొత్తపేట, గుంటూరు"కు వ్రాయండి.

కవిసార్వభౌమ సన్మాన సంఘము

రాజమండ్రి, సెప్టెంబరు 27: రాజమహేంద్రవరంలో స్థాపింపబడిన పై సంఘ ప్రధానకార్యదర్శి అడపనికొలను వెంకటలక్ష్మీనారాయణగారి క్రింది ప్రకటన గావిస్తున్నారు:—

శ్రీ కవిసార్వభౌమ సన్మాన సంఘము తరపున ఒక విజ్ఞప్తి యానజాంధ్రదేశమునకును, ఇతర ప్రాంతములకును ఇదివరకే అందజేసినదానియందిమి; కవిసార్వభౌమలన జరుపవలసిన సన్మాన సమయము త్వరలో నే లేదు వచ్చియున్నది. కావున అభిమానులు తమ తమ దయాగల విరాళములను పంటనే సన్మాన సంఘకోశాధికారికి పంప ప్రార్థన.

బెజవాడలో కమ్యూనిస్టు పార్టీకి ప్రజలకు ఘర్షణ

పోట్లాటలు-పోలీసుకి గాయాలు

బెజవాడ, సెప్టెంబరు 27: రహస్యపుస్థలములందు కమ్యూనిస్టుపార్టి ఆఫీసుమీద, బళ్లమీద రాళ్ళు విసిరినట్లు జరిగెను. కొద్దిసేటలో హిందూ హైస్కూలు వద్దనున్న కమ్యూనిస్టుపార్టి ఆఫీసుపట్ల కమ్యూనిస్టు పార్టివారికి ప్రజలకు పెద్దలాట జరిగెను. ఆసందర్భములో గ్రామ కనకయ్యకు చాలా ఎక్కువయిన దెబ్బలు తగిలినందున ఆసుపత్రిలో చేర్చబడెను. ఆ అల్వారు అసుపత్రియందు పోలీసువారు లారీలలో వచ్చి దెబ్బలాటను ఆపివేసి కమ్యూనిస్టుపార్టి ఆఫీసులోవున్న కర్రలు కమ్యూనిస్టుపార్టివారి ఆఫీసుదొడ్లో భావిలో పడవేసిన కర్రలు పోలీసువారు స్వాధీనపరచుకొని పుమారు పదిహేనుమంది కమ్యూనిస్టు పార్టివారిని అరెస్టుచేసిరి. పిమ్మట వీరు బెయిలుమీద విడుదలచేయబడిరి. రాత్రి ఈ తోజుతయు పొడవులో రిజర్వు పోలీసువారు కాపలా కాయుచున్నారు. ఈ దెబ్బలాటకు కారణం కొంతమంది కమ్యూనిస్టు పార్టి వారిని విమర్శించుచూ వుపన్యాసము నివ్వబడెననియు, అందునిమిత్తం తిరుపు జరిగినదనియు తెలియుచున్నది. (స్వ. వి.)

పాముకాటుకు చికిత్స

మట్లపాలెం నుండి పేరిచర్ల సుబ్బరాజు గారిట్లు వ్రాయుచున్నారు.

పాముకాటుకు మోఘమయినదన్ని, ప్రతి వ్యక్తికి అందుబాటులోనున్నదియు, ఖర్చు లేనిదియు పావుగంటలో ఏలాటి విషమునయినను హరించునదియు నగు సరళమూర్తి మను అరసోలెదు లగాయతు సోలెదు వరకు మోతాదు లోపలకు త్రాగించిన స్మారకము లేనిస్థితిలో వున్నను అరగంటలో విషము విరిగిపోయి మామూలు స్థితికి వచ్చును. అవసరమగు బట్టి రెండవ మోతాదుకూడా యివ్వవచ్చును. పది నిమిషముల వ్యవధిలో యిచ్చుట మంచిది యీ మూత్రము చిన్నపిల్లలదయిన నిర్దోషముగాన మంచిది అలాగే యిచ్చుటకు వీలు లేకపటికగానున్న, పాము కరచిన పెటనే తన మూత్రమునయినను పట్టి పుచ్చుకొనవచ్చును. స్మారకము వుండి ఎవరయినా పుచ్చుకొనుటకు శంకించేవారికి మిరియాల పొడి కలిపి యివ్వవచ్చును. యిట్లు చేయువారు ఒక్కరయినా నా చిరకాల అనుభవములో మరణించలేదు. నా మనవిని మన్నించి పిమ్మట పన్నెండు గంటలలోపల పట్టి ఆహారమును తీస్కొనగూడదు చుట్టలికి వగైరా పొగ పీల్చుటగాని వాసన చూచుటగాని కూడదు. పిమ్మట లఘువుగా భోజనము చేయవచ్చును.

రాజమండ్రిలో డాక్టరు అంబేద్కరుగారు

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 29: ఇండియా గవర్నమెంటు కౌన్సిలుసభ్యుడు డాక్టరు బి. ఆర్. అంబేద్కరుగారు నిన్న సాయంకాలము మెయిలులో ఈ పట్టణము విచ్చేసిరి. వీరితో కూడ ఆల్ ఇండియా షెడ్యూల్డు కాస్టుల ఫెడరేషన్ జనరలు కార్యదర్శి గారగు శ్రీ పి. యన్. రాజభోజగారును, శ్రీ వి. రామకృష్ణ ఐ. సి. యస్. గారు ఐ విచ్చేసిరి. రాజమండ్రి మజిలీలక్షగా గారగు శ్రీ యం. టి. రాజు ఐ. సి. యస్. గారు శ్రీ డాక్టరు గారికి స్టేషనవద్ద స్వాగతము నొసంగిరి. రాజమండ్రి స్టేషనునుండి శ్రీ అంబేద్కరు గారు మునిసిపల్ ఆఫీసుకి కారులో వెళ్లిరి. మ్యూజియము హాలువద్ద మునిసిపల్ చైర్మన్ శ్రీ సోమన కౌశేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్ శ్రీ కె. వి. కట్రావుగారు శ్రీ అంబేద్కరుగారికి స్వాగతము నొసంగిరి. నిన్న సాయంకాలము మ్యూజియము హాలులో డాక్టరు అంబేద్కరుగారికి రాజమండ్రి మునిసిపాలిటీవారు, యింకా మరికొన్ని సంస్థల స్వాగతపత్రముల సమర్పించిరి. ఇచ్చటనుండి వీరు రాత్రి మెయిలులో బెజవాడకు వెళ్లిరి. (స్వ. వి.)

కీ॥ శే॥ డా॥ ఎ. రాజగోపాలరుగారు

పుదుకోట, సెప్టెంబరు 28: స్థానిక గొప్ప పలుకుబడి ప్రతిష్ఠ సంపాదించిన డాక్టరు ఎ. రాజగోపాలన్ గారు టైఫాయిడు జ్వరంవల్ల మొన్న రాత్రి కాలధర్మమొందిరి.

శ్రీ యన్. యస్. వరదాచారి పెరోలు

తిరుపతి, సెప్టెంబరు 29: శ్రీ యన్. యస్. వరదాచారిగారి పెరోలు అక్టోబరు 5 వ తేది వరకు పొడిగింపబడింది.

నూతన గ్రంథాలయం

మదనపల్లి, అక్టోబరు 1: టి. కె. కె. యస్. యస్. ధర్మసంస్థ తరపున నొక పుస్తకభాండాగారమున్ను, ఉచిత పఠనాలయమున్ను సర్దుబుక్కస్వంత భవనమునందు 1-10-44 న కాపు గోడ్డున నిజమగు రాజమండ్రిలో జరిగిన శ్రీ రాఘవులు దూరు నుండుపాటి భగవంతుని సన్నిధిచే ప్రారంభోత్సవము జరుపబడెను.

చిన్నపత్రికలకు కాగితం

కాగితపు కంట్రోలరుతో గోష్ఠి సంపాదకుని సంభాషణ

చెన్నపట్నం, సెప్టెంబరు 30: 'గోష్ఠి' పత్రికా సంపాదకులగు శ్రీ సుబ్బిశెట్టి వెంకటసుబ్బారావుగారు నిన్న ఇండియా ప్రభుత్వమునకు కాగితపు కంట్రోలరుగా నైన ఎ. పెప్పర్ గారిని సందర్శించి ముఖ్యముగ చిన్నపత్రికల వారి యిక్కట్టుల గురించి విపులముగ మనవిచేసిరి. పేపరు కంట్రోలు ఉత్తరవులు వండి చేతికాగితమును తొలగించవలెననియు, చిన్నపత్రికలకు "న్యూస్ ప్రింట్" కోటాలు పిరిగ యివ్వబడవలెననియు, కాగితము పంపకమును ప్రత్యేక పరపతి సంఘముల ద్వారా యేర్పాటుచేయవలెననియు శ్రీ సుబ్బారావుగారు చెప్పిరి. పెప్పరుగారిందుగూర్చి సానుభూతిని ప్రకటించుచు, చేతికాగితము మాత్రము యీ అర్థరాత్రుండి తొలగించుటవలన ప్రభుత్వ మంగీకరింపదనియు, ఇంకవరకు "న్యూస్ ప్రింటు" కోటాలులేని చిన్నపత్రికలకు "కోటా"లను యిప్పించుటకు భారతప్రభుత్వ మంగీకరించినదనియు; పరపతి సంఘములద్వారా కాగితమును పంచుటయును పద్ధతి మంచిదేననియు, ఆయా అధికారులతో యీ విషయమునూర్చి చర్చింతుమనియు వారు వాగ్దానమొనర్చిరి.

మూడ్ ఖండు ప్రాజక్టు

మూడ్ ఖండు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము ఒడుబడికగ గూర్చి మదరాసు బ్రిస్బా ప్రభుత్వముల ప్రకటన అక్టోబరు రవ తేదీన వెలువడును.

ఉద్యోగవార్తలు

డా॥ బి. హెచ్. పద్మనాభపాయి గారు విశాఖపట్నం నుండి మదరాసు మెడికలు కాలేజి ప్రఫెసరుగ నియమింపబడిరి.

డా॥ టి. కె. రామనుగారు, ఆంధ్ర మెడికలు కాలేజి ప్రఫెసరుగా నియమింపబడిరి.

కె. సత్యనారాయణగారు, రాజమండ్రి ట్రయినింగు కాలేజినుండి ఆర్ట్సుకాలేజి లెక్చరరుగ మార్చబడిరి.

ఎరువుచిత్తనాల పంపకం

1944-45 లో యీదిగువ విస్తీర్ణాలకు పప్పిరుపు చిత్తనాలు పంచుటకు యీదిగువరీతి మొత్తమును ప్రభుత్వంవారు మంజూరుచేసిరి:— తూ. గోదావరి రూ. 2500, తీర్పుజిల్లా రు. 1000, నెల్లూరు రు 3000, స.గోదావరి రు 100, కృష్ణా రు 500, గుంటూరు రు 750, మొత్తం రు 8750

నెల్లూరుజిల్లాలో రయితులకు ఉచితంగా చిత్తనాలు ఇచ్చుట తిరిగి వారు 75% చిత్తులు వ్యవసాయశాఖవారికి విక్రయించాలను షరతుపై ఒప్పంగబడెను.

కృష్ణాలో యీ 30,000, గుంటూరులో యీ 31,257 ఖర్చుచేసి చిత్తనాలు కొని రయితులకు అమ్మాలని ఉత్తరవు చేసిరి.

గాంధీ జయంతి

గాంధీజయంతి ఉత్సవం మూటురోడు మహాజన సభామందిరమున డా॥ సత్యన్నారాయణ నియోగులగారి అధ్యక్షతను 2 వ తేదీ సాయంకాలం 6 గం॥ జరుగును. ముత్తురంగ మొదలియారు, డా॥ పి. సుబ్బరాయను, బి. ఎస్. మూర్తిగారు ఉపన్యసింతురు. ఉదయం 9 గం. నూలు వడికుపోటీ జరుగును.

మదరాసు కార్పొరేషను జన్మదిన సంబరాలు

మదరాసు, సెప్టెంబరు 30: మదరాసు నగరానికి నిన్న ఉత్సవదినం నగరపాలక సంఘము కార్పొరేషను 1688 సం॥రము సెప్టెంబరు 29 వ తేదీన ఈస్టుఇండియా కంపెనీ మాత్రతో కింగ్ II రాజు అనుమతితో యీ కార్పొరేషను చట్టప్రకారం స్థాపించబడినది. ఆ జన్మదినోత్సవం నిన్న జరపాలని మేయరు డా॥ నియోగులగారు నిశ్చయించి నిన్న కడు వేడుకగ జరిపించిరి.

ప్రకటన

కర్నూలులో మా ఆంధ్రదిన, చిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అయ్యంగారు శ్రీ టి. జమ్మన్నగారికి శ్రీ వి. రామకృష్ణయ్యగారి స్థానే మా న్యూసుపేపరుగా ది 1-10-1944 తేదీనుండి నియమించినాము.

* * *

సంధ్యాలలోగూడా ఆంధ్రదిన, చిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అయ్యంగారు శ్రీ ఎ. నారాయణగారికి శ్రీ కె. సుబ్బులు పాత్రుడిగారి స్థానే మా న్యూస్ పేపరుగా ది 1-10-1944 తేదీనుండి నియమించినాము.

* * *

ముప్పిడిపాలెంలో మా ఆంధ్రదిన, చిత్రవార, భారతి, పత్రికలను వారి స్వంత బాధ్యతపై అయ్యంగారు శ్రీ సి. లక్ష్మణదాసుగారిని మా న్యూస్ పేపరుగా ది 1-10-1944 తేదీనుండి నియమించినాము.

మేనేజరు.

లక్షలకొలది మానవులు బాధపడ నక్కరలేదు!

కడుపులోని బాధలకు మూలకారణం

అజీర్ణత, తరచు కడుపులోని బాధలకు మూలమని వైద్యశాస్త్రరీత్యా నిర్ధారణ అయినది. అధికమైన ఆమ్లము, తీర్పశక్తిని తగ్గించును. అది పలిసి జీర్ణం కాకుండా వుండిపోవును. తిన్నది జీర్ణము కాకుండా చేరుకొని వుండుటవలన, కడుపుపుబ్బించు వాయువులవల్ల సేగాక, పొట్టయొక్క ప్రక్కలను తినివేయు ఆమ్లము వల్లకూడా కడుపునొప్పి వచ్చును. ఆమ్లాధిక్యతే మీ కడుపులో కల్లోలపరచే చిహ్నాలు మీలో అగపడును కనుక, ఈ విధంగా బాధపడుతుంటే జాగ్రత్తగా వుండండి.

పెద్దబిళ్లలు 1-1/2 చిన్నవి రు.2/4 పోస్టు ఖర్చు విడిగను.

తాము తక్షణంలో నయంచేసుకోగల బాధకు లక్షలాదిజనులు గురియైనారు! దుర్భరమయిన అజీర్ణము, జకరము, ఆమ్లము, వాయువు, గుండెమంటలు, తదితర కడుపులోని జబ్బులు 'బైసురేటెడ్' మగ్నీషియాకు 'BISURATED MAGNESIA' త్వరలో లొంగిపోవును. అది కడుపులో బాధలను అంతమొందించును. భోజనానంతరం గాని నొప్పి వచ్చినప్పుడు గాని ఒక చెంచాడు (లేక 4 లేక 5 బిళ్లలు) 'బైసురేటెడ్' మగ్నీషియా కొద్దిగా నీళ్లలో కలిపి పుచ్చుకోవడమే రహస్యము. సులభమైన, ఖర్చులేని 'బైసురేటెడ్' మగ్నీషియా 'Bisurated' Magnesia చికిత్స ప్రపంచమందంతటా డాక్టర్లచే సిఫార్సు చేయబడినది.

బైసురేటెడ్ మగ్నీషియా యెట్లా ఉపశమింపజేస్తుంది.

కంటకమైన కడుపులోని బాధలకు మూలమైన ఆమ్లాధిక్యతను బైసురేటెడ్ మగ్నీషియా Bisurated Magnesia ముందు తగ్గిస్తుంది. పిత్తాల మీద ఈ బాధను తగ్గించే అందలి పదార్థాలు వెంటనే బాధోపశమనం చేయడంతోటే మిగతా పదార్థాలు తమ పనికి పూనుకుంటవి. అతి జాగ్రత్తగా తయారుచేయబడిన దీనిలోని ఒక పదార్థం ఆమ్లాధిక్యతను నిష్క్రియలగకుండా చేస్తుంది. వేరొకటి, కడుపులో మంటపెట్టు ప్రక్కలను పూర్తి ఉపశమనం కలిగేవరకు వాటిని కాపాడుతుంది.

No. 7

మామూలు బిస్మాగ్ గుర్తు ప్రస్తుతం యుద్ధకాల ప్యాకింగుగా మార్చబడినది. దీనికాదే అప్పుడు "బిస్మాగ్" నీళ్లుచెదరకుండా వున్నది లేనిది గమనించండి.

BISMAG
REGD TRADE MARK

బైసురేటెడ్ మగ్నీషియా (ప్రస్తుతం బిస్మాగ్) పొడరు, లేక బిళ్లలు లభించును.

బిస్మాగ్ లిమిటెడ్,
ప్రేంకోర్టు, లండన్, ఎన్. 16.

యుద్ధంలో డన్‌లప్

జీపబుల్!

మిలిటరీ శబ్దరత్నాకరంలో 'జీపబుల్' అనేపదానికి త్వరితగతిని శాశ్వతస్థానం లభిస్తుంది—జీప్ మోటారు రప్పు మిగతావి. చోర నాక్యమైన ప్రదేశంలో వెళ్ళడాన్ని వర్ణించడానికి ఈ పదాన్ని వాడుతారు.

పిట్టకొంచెం, కూతఘనం అన్నట్టు ఈ చిన్న మోటారు చేసే పని ఇంతింతకాదు. ఇది ఇంత ప్రశంస పొందుతున్నందుకు డన్‌లప్ కంపెనీవారు గర్విస్తున్నారు. జీప్ మోటారులకు డన్‌లప్ కంపెనీవారు ఎంతో విశ్వాసంతో ఋణపడి వున్నారు. సలసల కాగే ఎండలోనేమి, దుర్భరమైన పొగమంచులోనేమి, కత్తి పదునుగల కొండలలోనేమి, నిలువులోతుగల బురదలోనేమి చేల కొలది పనిచేస్తున్న న్యుమేటిక్ టైర్లు ప్రపంచ మంతటా సాటిలేని పని ఒక్కరోజులో ఋజువు చేసుకొన్నాయి. శాంతిసమయంలో అయితే ఈ సంగతి తెలుసుకోడానికి సంవత్సరం అవుతుంది. ఈ అనుభవాన్ని బట్టి యుద్ధానంతరం డన్‌లప్ టైర్లు ఇంకా ఉత్తమంగా, చవకగా, ఎక్కువ మన్నిక గలవిగా తయారు చెయ్యబడుతాయి.

డన్‌లప్

యుద్ధ, శాంతి సమయాలలో ఎప్పుడూ అగ్రస్థానమే

DK. 255 TG.

ప్రకటన

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లి"

బాంబే మ్యూచుయల్ బిల్డింగ్,

హార్నబీ రోడ్-బొంబాయి.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటి లిమిటెడ్ సభ్యుల అసాధారణ సర్వసభ్య సమావేశము బొంబాయిలో బాంబే మ్యూచుయల్ బిల్డింగు నందలి సొసైటీ రిజిస్టర్డు ఆఫీసులో, 1944 అక్టోబరు 28-వ తేదీ శనివారము మ॥2-30 గం॥లకు తిరువు తీర్మానము ప్రత్యేక తీర్మానముగా ప్రతిపాదింపబడుటకు జరపబడును.

ప్రత్యేక తీర్మానము

1. దిగువ విధముగా ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషన్ మార్చబడుట

(a) 42 ఆర్టికిలునందు "శెక్రటరి" అను మాటకు ముందు "మేనేజరు" అను మాటను, "శెక్రటరీ" అనుమాటకు తరువాత "సదరు పని చేయుటకు డైరెక్టర్లచే అధికార మొసంగబడిన మరియే యితర ఆఫీసరుగాని" అను పదము చేర్చవలెను.

(b) 45 (f) ఆర్టికిలునందు "ఇతర" అను మాటను తీసివేయవలెను.

(c) 49 ఆర్టికిలునందు "మీటింగు కు రు 50/- లు గాని జనరల్ మీటింగులో సొసైటివారిచే అప్పుడప్పుడు నిర్ణయింపబడు యింకా యెక్కువ మొత్తముగాని" అను పదమును తీసివేసి "బోర్డు వారిచే రు 100/- లకు మించకుండా అప్పుడప్పుడు నిర్ణయింపబడు మొత్తముగాని" అనుపదమును చేర్చవలెను.

(d) 53 ఆర్టికిలుబదులు దిగువ ఆర్టికిల చేర్చవలెను:—"మేనేజరుగాని లేక బోర్డు వారిచే అధికార మొసంగబడిన యితర ఆఫీసరుగాని, డైరెక్టర్లమీటింగు జరుపవచ్చును. చైర్మన్ వల్లగాని లేదా ఏ యిద్దరు డైరెక్టర్ల వల్లగాని అవిధముగా కోరబడినయెడల, ఆతడు మీటింగు జరుపవలెను."

(e) 56 ఆర్టికిలులో "25" అంకె తీసివేసి దానికిబదులు "10" అంకె చేర్చవలెను.

(f) ఆర్టికిలు 62 (b), 88, 91, 92 లో "శెక్రటరి" "మేనేజరు" అనుమాటలు ముందు వెనుకలుగా మార్చవలెను.

(g) 64 ఆర్టికిలులో (e) క్లాజు సబ్‌క్లాజు (f) లో "యీ ఆర్టికిలుయొక్క సబ్‌క్లాజు (d) లో తెల్పబడియున్న దితప్ప "ఇదికరము" అనుమాటను తీసివేసి క్లాజు (f) లో "ఐదు" అనుమాటకుబదులు "2" అను అంకె చేర్చవలెను.

(h) 64 ఆర్టికిలులో, క్లాజు (g) తీసివేయవలెను.

(i) 64 ఆర్టికిలు క్లాజు (h) లో "అయిదు" అనుమాటకు బదులు "మూడు" అనుమాటను, "ది" అను అంకెకు బదులు "4" అను అంకెను, సదరు నిబంధనలో "సబ్‌క్లాజు (g) యీ సబ్‌క్లాజు క్రిందనున్నూ" అను మాటలు తీసివేయవలెను.

(j) 64 ఆర్టికిలు, క్లాజు (i) లో "ఇండియాలో యిన్‌కార్పొరేటు కాబడి, పెట్టుబడి తేదీకి పూర్వము పదిసంవత్సరములలోను ప్రతియేడు, సాధారణ వాటాలమీద వెల్లడింపబడిన మూలధనమునకు డివిడెండు పంచిపెట్టిన యేయితర బ్యాంకు యొక్క వాటాలలోను" అనుమాటలు నివర చేర్చవలెను.

(k) 64 ఆర్టికిలు, క్లాజు (j) లో "ఇండియన్" అనుమాటకు తరువాత "లేక విదేశ" అనుమాటలను చేర్చి, "యిన్సూరెన్సు ఆక్టు కొరకుగాను సెంట్రల్ గవర్నమెంటువారిచే ఆమోదించి నోటిఫై చేయబడిన" అనుమాటలు తీసివేయవలెను.

(l) 64 ఆర్టికిలు క్లాజు (k) లో చివర లేదా "సిలో," అను మాటను చేర్చవలెను.

(m) 65 ఆర్టికిలు తీసివేయవలెను.

(n) 76 ఆర్టికిలులో "రెండు" అను మాట వచ్చినచోట్ల రెండును తీసివేసి, దానికి బదులు "ఒకటి" అనుమాటను చేర్చవలెను. ఈ ఆర్టికిలు క్లాజు (2) లో "శెక్రటరీ" అనుమాటవచ్చినచోట్ల రెండును దానికి ముందు "మేనేజరు" అను మాటను చేర్చవలెను.

బోర్డువారి వుత్తర్వున

టి. సి. కపూర్,

మేనేజరు.

చేయదలంచినమార్పులను సభ్యులు శ్రద్ధగా గమనించవలెనని కోరడమైనది. వారికి సహాయముగా నుండుటకు మాత్రమే దిగువ విషయములు వివరింపబడినవి.

42-వ ఆర్టికిలు ప్రకారము, డైరెక్టర్ల యెన్నికకు సర్వసభ్యుల చేరిన నామినేషనులను ఒక జాబితాగా తయారుచేయుటకు శెక్రటరీ కోరబడియుండెను. ఈ సవరణవల్ల "మేనేజరున్నూ, ఆవిధముగా చేయుటకు ప్రత్యేకముగా అధికార మొసగబడిన యితర ఆఫీసర్లు" గూడ కోరబడియున్నారు.

ఆర్టికిలు 45 (f) ప్రకారము, ఇతర లైఫ్ యిన్సూరెన్సు కంపెనీలయొక్క ఏజంటులు, ఆఫీసర్లు అయినను డైరెక్టర్లుగా నుండుటకు అర్హులుకారు.

ఆర్టికిలు 49 క్రింద, బోర్డుమీటింగుకు హాజరయిన ప్రతి డైరెక్టరుకు ఒక్కొక్కసారి వేతనమునకు రునుము రు 50 లు నిర్ణయింపబడినది. ఇప్పటినుండి డైరెక్టర్ల బోర్డుమీటింగుకు హాజరగు ప్రతిడైరెక్టరుకు బోర్డువారు రు 100 లకు మించకుండా నిర్ణయించు మొత్తము యివ్వబడును.

53 వ ఆర్టికిలుప్రకారము, బోర్డు అత్యవసరసమావేశము చైర్మన్‌గారు లేనపుడు యిద్దరు డైరెక్టర్లు జరుపవచ్చును. ఈమార్పువల్ల మేనేజరుగాని, చైర్మన్ లేక యిద్దరు డైరెక్టర్లు కోరినచో మరియే యితర ఆఫీసరుగాని మీటింగు జరుపవచ్చును.

56 వ ఆర్టికిలు ప్రకారము, కమిటీ మీటింగుకు గోష్ఠప్రమాణరుసుము రు 25/- ఇపుడు గోష్ఠప్రమాణ రుసుము రు-50/- లకు ఉద్దేశింపబడియున్నది.

ఆర్టికిలు 62 (b) 88, 91, 92 లో తలపెట్టిన మార్పు, అందులో పేర్కొనబడిన ఆఫీసరుల పరుసను మార్చుటయే.

ఆర్టికిలు 64 (e) ప్రకారము, ప్రజాప్రయోజనము కొరకేర్పడిన కంపెనీల Public Utility Companies లో గ్యారంటీడ్ షేర్లలోగాని ప్రిఫరెన్సు షేర్లలోగాని పెట్టుబడిచేయవచ్చును. అయితే, ఇట్టి కంపెనీలు పెట్టుబడిచేయు తేదీకిముందు రెండు సంవత్సరములు సాధారణషేర్లమీద సాలుకు 4% చొప్పున డివిడెండు ఇచ్చియుండవలెను. క్లాజ్ 64 (f) క్రింద, ప్రజాప్రయోజనపు కంపెనీలుగాక, పెట్టుబడికి పూర్వము 5 సంవత్సరములు సాలుకు 4% చొప్పున డివిడెండు చెల్లించియుండిన ఇతర కంపెనీలలోకూడ ప్రిఫరెన్సు షేర్లలోను, మొదటి తనఖా డిబెంచరులలోను పెట్టుబడి చేయవచ్చును.

ఆర్టికిలు 64 (g) క్రింద పెట్టుబడిచేయు సంవత్సరమునకు వెనువెనుక ఆయిదు సంవత్సరములు సాలుకు 4% రేటున డివిడెండు చెల్లించియుండిన ప్రజాప్రయోజనపు కంపెనీల సాధారణషేర్లలో పెట్టుబడిచేయవచ్చును. క్లాజు (h) క్రింద ప్రజాప్రయోజనపు కంపెనీలుగాని ఇతర కంపెనీల సాధారణషేర్లలో, అట్టి కంపెనీలు, పెట్టుబడిచేయుటకు వెనువెనుక 5 సంవత్సరములు సాలుకు 5% చొప్పున డివిడెండు ఇచ్చియుండినచో, పెట్టుబడి చేయవచ్చును. ఇప్పుడు ఈ భేదము తీసివేసి పెట్టుబడిచేయుటకు వెనువెనుక మూడుసంవత్సరములు సాధారణ షేర్లమీద సాలుకు 4% చొప్పున డివిడెండు ఇచ్చియుండిన ప్రజాప్రయోజనపు కంపెనీయొక్కగాని, ఇతరకంపెనీలయొక్కగాని సాధారణషేర్లలో పెట్టుబడులు చేయగలుగునట్లు చేయ తలపెట్టబడినది.

ఈ ప్రాస్పెక్టస్‌లో మార్పు సబ్‌క్లాజు (g) తొలగింపబడుటచేతమాత్రమే కలుగుచున్నది.

64-వ ఆర్టికిలు (i) క్రింద రిజర్వుబ్యాంకు, ఇంపీరియల్ బ్యాంకుషేర్లలో పెట్టుబడులు చేయవచ్చును. ఇప్పుడు ఈ క్లాజును భారతదేశపు ఇతరబ్యాంకులలోకూడ పెట్టుబడులు చేసుటకు వీలుగ విస్తరింప తలపెట్టబడినది. అయితే ఇట్టిబ్యాంకులు పెట్టుబడిచేయుటకు పూర్వము 10 సంవత్సరములు సాధారణ షేర్లమీద డివిడెండు ఇచ్చియుండవలెను.

64-వ ఆర్టికిలు (j) క్రింద భారతసంస్థానములచే జారీచేయబడిన లేదా పూచీ ఇవ్వబడిన లోన్లు, డిబెంచరులు, బాండ్లు, ప్రామిసరీనోట్లమీద, ఇట్టివి 1938-వ సం॥పు ఇన్సూరెన్సు చట్టముక్రింద "ఆప్రూవుడు సెక్యూరిటీ" లయియుండినచో, పెట్టుబడి చేయవచ్చును. ఇప్పుడు భారత సంస్థానములచేనయినను, విదేశ రాజ్యములచేనయినను జారీచేయబడిన, లేదా పూచీ ఇవ్వబడిన లోన్లుగాని, బాండ్లలోగాని, డిబెంచరులలోగాని, ప్రామిసరీనోట్లలోగాని పెట్టుబడి చేయుట అనుమతించునట్లుచేయ తలపెట్టబడినది. మాటలు తొలగించుటవలన సొసైటీవ్యాపారముచేయుచున్న స్వదేశసంస్థానములయొక్కగాని, ఇతర దేశములయొక్కగాని బాండ్లు మొదలగునాటిలో పెట్టుబడి చేయగలుగుటకును, యేసంస్థానమున లేదా దేశమున వ్యాపారము చేయుచుండునో అచ్చటి ఇన్సూరెన్సు నట్టముమీదకు అచ్చటి ప్రభుత్వపు సెక్యూరిటీలు లేదా ఆప్రువుడు సెక్యూరిటీలు నిర్ణయించు అచ్చటి 'లా' ను అనుసరించగలుగుటకును వీలగును.

64-వ ఆర్టికిలు (k) క్రింద బ్రిటిష్ ఇండియా లేక బర్మాయొక్క మ్యునిసిపాలిటీలు, ఇంప్రువుమెంటు ట్రస్టులు, లోకల్ బోర్డులు మొదలగువాటి లోన్లు, డిబెంచరులు, బాండ్లు ఇంకను ఇతరసెక్యూరిటీలలో పెట్టుబడి చేయవచ్చునని యున్నది. ఈ పెట్టుబడులు చేయుచోట్లకు 'సింహళము' కలుపతలపెట్టబడినది.

65-వ ఆర్టికిలు సస్పెన్సు అకౌంటు తెరచుటకును, అకౌంటు నడపుటకు ఇరువురు ఆఫీసరులకు అధికార మిచ్చుటకును ఏర్పరచియున్నది. ఈ ఆర్టికిలు ఇంకను, సస్పెన్సు అకౌంటులోని చెక్కులపై తదితర చెక్కులు సెక్యూరిటీలన్నియు కనీసము ఇరువురు డైరెక్టర్లు సంతకముచేయునట్లు ఏర్పరచియున్నది 62-వ ఆర్టికిలు యొక్క (p) (s) క్లాజులు అకౌంట్లు తెరచుటకును వాటిని నడపుటకును ఏర్పరచియున్నది. అయితే సొసైటీ వ్యాపారము ప్రబలముగా విస్తరించినది. ఇది గమనించి ఆలస్యము కానీయకుండుటకుగాను చెక్కులకు సెక్యూరిటీలను ఇద్దరు డైరెక్టర్లు సంతకముచేయవలెననునది అనవసరమని తలపబడినది. 62-వ ఆర్టికిలుక్రింద ఈ విషయములలో ఏర్పాటుచేయుటకు డైరెక్టరులకు అధికారమున్నది గనక ఈ విషయమును ఏర్పరచుట డైరెక్టరులకు వదలుచు 65-వ ఆర్టికిలు తొలగింపబడుచున్నది.

76-వ ఆర్టికిలుక్రింద సొసైటీ మొహరు (సీలు) ఇరువురు డైరెక్టరులసమక్షమున ఉపయోగింపవచ్చునని యును, మొహరు వేయవలసిన డాక్యుమెంట్లను ఇద్దరు డైరెక్టర్లును, సెక్రటరీ, లేదా ఇతర ఆఫీసర్లును సంతకము చేయవలెననియు ఏర్పరచియున్నది ఇప్పుడు మొహరు ఒక డైరెక్టరుసమక్షమునే ఉపయోగింపవలెననియు, ఇదేవిధమున మొహరు వేసిన డాక్యుమెంట్లమీద ఒక డైరెక్టరు సంతకముమాత్రమే చాలు ననియు ప్రతిపాదింపబడినది. ఇంకను "సెక్రటరీ" అనుమాటకు ముందు "మేనేజరు" అనుమాట చేర్చవలెననికూడ ప్రతిపాదింపబడినది.

సొసైటీ ఆర్టికిల్సుయొక్క ముద్రితప్రతిని సొసైటీ రిజిస్టరుఆఫీసులో రోజూజనసైనవారు ఆఫీసు తెరచియుండుకాలమున పరీక్షించవచ్చును. దీనికాపీ కోరువారు ఒకరూపాయి చెల్లించిన ఇవ్వబడును. మార్పుటకు లేదా తొలగించుటకు ప్రతిపాదింపబడిన ప్రస్తావింపబడిన ఆర్టికిల్సుకాపీలు కోరెడి సభ్యులకు ఎట్టివార్జి లేకుండ ఇవ్వబడును.

నా ఆఫీసులో పని అంతకంటే కాదు

లేఖార్థాలు బయటికి పొక్కిన విషయము

జిన్నాగారి స్వాభిప్రాయం

బొంబాయి, సెప్టెంబరు 30: తమ ఉభయులకూ జరిగిన లేఖల విషయాలు బయటికి పొక్కిన సంగతిని గురించి జిన్నాగారు చేసిన ప్రకటన ఇది: "ఈ విషయములో తమ ఆఫీసులోపం ఏమీలేదనీ, ఆ మాట బల్లగుద్ది చెప్పగలమనీ గాంధీగారన్నారు. అంతే, ఆ పనికిమాలిన పని నా ఆఫీసు చేసిందని ఆయన అభిప్రాయమన్నమాట. ఈ సంగతిని గురించి ముందుగానే నాకు ఆయన హెచ్చరించినట్లూ, నేను ఆ మాటలు చెవిలో వేసుకోకుండా అలక్ష్యముగా వుండిపోయినట్లూ కూడా వారు చెప్పారు. ఇది శుద్ధ అబద్ధం నేను అలక్ష్యముగా వుండిపోయా ననడం పట్టిరాల్ల. బ్రిగ్రాధవనం ఒక సత్రంలాంటి స్థలమనీ, ఎవరు పట్టితే వారు అందులోకి వెళ్ళి నేర్చుగా తిరుగులాడడానికి అవకాశమున్నదనీ, నా భవనం అల్లాటిది కాదనీ, వచ్చిన పనేమో ముందుగా స్పష్టంగా చెప్పి, పి నా అనుమతి పొందితేనే గాని ఎవరూ నా భవనంలోకి రావడానికి సాధ్యమే కాదనీ నేను ఆయనకు విస్పష్టంగా జవాబిచ్చాను. ఈ విషయములో నన్నేమి చేయమంటారో చెప్పమన్నాను. అంతతో ఆ విషయం చల్లారిపోయింది. నిజముగా ఈ విషయంలో తప్పెవరో అతీగతీ నిర్ణయించకుండా అకాలముగా నా ఆఫీసు పైన నేరం మోపడం చాలా విచారకరం. ఆ దుస్థితిని నేను గర్హిస్తున్నాను.

ఆ నాటి సాయంకాల ప్రార్థనలప్పుడు ఆయన చేసిన ప్రసంగంలోనూ, పరిమిలాను పత్రికలవారితో సలిపిన ఇష్టాగోష్ఠిలోనూ కూడా ఆయన చెప్పిన మరికొన్ని సంగతులకు కూడా నేను మిక్కిలి విచారిస్తున్నాను. మా సమష్టి ప్రకటనలోని అసలు అంతరార్థానికే భంగం కలిగించేటట్టి పద్ధతికి దుర్వ్యవహారత్తుగా దా తీసిన ఒక ప్రచారానికి ఆయన ప్రారంభించడం శోచనీయం."

పత్రికా ప్రతినిధుల సమావేశం బుధవారం జరిపెదరు

బొంబాయి, అక్టోబరు 1: ఈనెల 4వ తేదీ బుధవారం మధ్యాహ్నం జిన్నాగారు పత్రికా ప్రతినిధుల సమావేశం జరిపి ఇటీవల తాను గాంధిగారితో జరిపిన సంభాషణలు గూర్చి తన అభిప్రాయములను వివరించెదరని తెలియుచున్నది.

గాంధి జయంతి

మదరాసులో

ఊరేగింపులు నిషేధం

మదరాసు, సెప్టెంబరు 30: — గాంధి జన్మదినోత్సవ సందర్భమున అక్టోబరు 2 వ తేదిన ఊరేగింపులు, సభలు జరుపుటకు అనుమతి ఇవ్వరాదయునని మద్రాసులో ఏర్పడిన గాంధిజయంతి ఉత్సవముల ఉపసంఘమువారు మద్రాసు పోలీసుకమిషనరుగారికి వ్రాసికొనిరి. ఉత్సవములు జరుపుటకు వీలులేదనియు సభలుమాత్రము జరుపుకోవచ్చునని యు పోలీసు కమిషనరు ఉపసంఘమునకు ప్రత్యుత్తరం పంపిరి.

"ఫాసిస్టు మహాత్ముడు"

లండను పత్రికలో నీచమగు ఆరోపణలు

లండను, సెప్టెంబరు 30: గాంధి జిన్నా సంప్రదింపులు భగ్నమగుటకు సాగా పెట్టుబాటు, 'కాండిడస్' అను ప్రచ్ఛన్నమైన పేరుతో, 'డెయిలీ హెరాల్డ్' అనే బ్రిటిషు పత్రికలో గాంధిమహాత్ముని పైన తుచ్ఛమైన నిందలను ఆరోపిస్తూ ఒకానొక రాక్షస వ్యాసం వ్రాశారు. 'గాంధి-హిందూస్థానం యొక్క ఫేసిస్టు మహాత్ముడు' అని ఈ వ్యాసం యొక్క శీర్షిక. లార్డుకెడ్స్‌లీ అనే టోరీపక్షీయుని చేత ఈ పత్రిక నిర్వహింపబడుచూవుంది ఈ వ్యాసంద్వారా గాంధిజీపై అతి నీచమైన నిందలను మోపినందుకున్నూ, అసత్యకల్పనలు కూర్చినందుకున్నూ లండను భారతవర్గాలలో తీవ్రమైన ఆగ్రహం కలిగింది

'కాండిడస్' ఈ క్రింది విధంగా తన వ్యాసములో నిరూపించాడు: "ఇండియాను కాంగ్రెసు నియంతృత్వాధికారం కిందనూ (తాను కాంగ్రెసుకు నేతగనూ) స్థిరపరుచుటకేసుకై గాంధిగారు చూపిన ముడిపట్టువలన కీర్తివిడియాలేని, సగం కనిపించి సగమనుపించని ఫేజం తప్ప వేరొకటి కాదు భారతదేశంలో మానవ స్వభావం యెట్టి వికారాలనైనా దాల్చుతుంది అట్టి భారతదేశంలో వైతం ఫేసిస్టు మహాత్ముడు ఒక విచిత్రమైన, వినూతన మైన దేశార్థరాజకీయ ప్రవృత్తి విశేషం."

'కాండిడస్' అనే ప్రచ్ఛన్నమానమన్ అల్‌ఫ్రెడ్ లాట్సన్‌గారు మారుపేరేమోనన్న వదంతులున్నవి. గ్రేట్ బ్రిటన్ అండ్ ది యీస్టు' అనుపత్రికలో వాట్సను దూషణలు సుప్రసిద్ధమైనవే. ఈవారపత్రికకునూ, బ్రిటిషుశాఖకునూ గల సంబంధాన్నిగురించి స్టార్టుగెల్లుగా రిదివరలో 'ప్రెస్సు ఆఫ్ ఇండియా, పత్రికలో వ్రాసివున్నారు.

ప్రధాన బాధ్యత గాంధిదే

గాంధి జిన్నా సంభాషణల వైఫల్యానికి గాంధిజీని ప్రధాన బాధ్యుడుగా చేస్తూ 'కాండిడస్' ఇలా వ్రాస్తున్నాడు:

"నిస్పష్టమైన భావనగాని, కనీసం సామాన్యపు తెలివితేటలతో కూడుకున్న ఆలోచనగాని గాంధిగారి లక్షణాలలో ఒకటిలేదు. వయస్సు హెచ్చినకొద్దీ అతడు మరింతమందమతి అవుతున్నాడు. ఎందుకూకొరగాని, శూన్యమైన ప్రకటనలు చేయటానికి వెనుదీయడు. ఇలాంటి రిక్తప్రకటనలను ఏ అమెరికా రాజ్యాగవేత్తగాని, ఏ బ్రిటిషునాయకుడుగాని చేసినట్లయితే, దేశమంతా అతని నవ్వులపాలు చేసి, దూరంగా తరిమివేస్తుంది. గాంధిగారి మాటలకు ఒక్కనిదర్శనం చూపుతాను. హిందూముస్లిం ఐకమత్యం తన జీవితాశయమట. కాని, విదేశీ పరిపాలనకు తొలగించంది అది సాధ్యంకాదట. ఇంతకంటె నిరాధారమైన, అసమర్థనీయమైన ప్రకటన మరొకటుండదు".....

లక్షలకొలది సనాతన హిందువులు గాంధిగారి నాయకత్వాన్ని అంగీకరించరనీ, ఐదుకోట్ల అస్పృశ్యులు కూడా వారి నడవడి చరనీ 'కాండిడెసు' వ్రాస్తాడు, కాని గాంధిగారు యెవ్వరికి ప్రతిదో, యెవ్వరికీ ప్రతినిధికాకపోతే జిన్నాగారాయనతో యెందుకు సంభాషించాడో అవిషయం మాత్రం 'కాండిడెసు' చెప్పడు.

గాంధిగారి వల్లనే క్రిప్సు సూచనలు నిరాకరించబడినవని ఆరోపిస్తూ కాండిడస్ ఇలా అంటున్నాడు: "యూరోపియనులు ఇండియాలో అడుగుపెట్టటానికి ముందెన్నడో అక్కడ తగాదాలు బయలుదేరినవి. ఆతగాదాలలో బ్రిటిషువారు తీర్పరులుగా వుండినారు. అట్టివారితో ఆ తీర్పుకుర్చుకోటానికి గాంధి సంసిద్ధుడుగా లేడు. మస్లిములతో నైనా రాజీకి రాడు."

గాంధిగారి జపాను పక్షపాతం

ఆసియా సమస్యకు మరుపరచటానికై గాంధిజీ జపానుకు అనుకూలుడవనిందకు 'కాండిడస్' ఈ సందర్భంలో కూడా తిగిదుద్దాటిస్తున్నాడు "జపాన్ ఇండియా పొలిటికలు మీద ఉద్దతి చూపుతున్నప్పుడు జపానుకు నియంతలను వ్యాఖ్యానించటంలో గాంధిగారు రెండో నిగ్రహం కనబరచాడు." అని 'కాండిడస్' వ్రాశాడు.

లండనులోని భారతవర్గాలఆగ్రహం

'కాండిడస్' వ్యాసం గాంధిజీపై మానసికమైన, దుర్భావములతోకూడిన జరోపణలు కలిగివుండటంచేత లండన్ భారతవర్గాలలో చాలాతీవ్రంగా విమర్శించబడుతున్నది.

వి. కె. కృష్ణమీనన్ గారున్నూ, పార్లమెంటు సభ్యుడు ప్రిట్‌గారున్నూ ఈ వ్యాసాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తున్నారు. ఇది మానసికమైన సంబంధించిన నేరం కిందికి రాగలదని ఇచ్చటి న్యాయశాస్త్రజ్ఞులు తలుస్తున్నారు. గాంధిగారి తరపున ఏదైనా న్యాయశాస్త్రసంబంధమైన చర్యపుచ్చుకనేట్లయితే శ్రీకృష్ణమీనన్, ప్రిట్‌గార్లు తగినవిధంగా తోడ్పడేదుకు సిద్ధంగా వున్నారని యునైటెడ్ ప్రెసువిలేఖ తెలుపుతున్నాడు.

అరబ్బు రాజ్యాల సభ్యత

పాలస్తీన విషయమై క్లిష్ట సమస్యలు

అడ్డాండ్రియా, సెప్టెంబరు 30: అరబ్బీ రాజ్యముల సభ్యత కొరకై ఈస్టులోని అలెగ్జాండ్రియా నగరమందు అరబ్బీ రాజ్యాల సభజరిగింది. ఈసభ పర్యవసాన విషయమై ఈస్టులో ప్రముఖులు యీ ఆసక్తి కొంటున్నారు. ఈ సభ జరుగుటవల్ల అరబ్బీ రాజ్యాలకు పరస్పరంగా ఆర్థిక వ్యాపార సంబంధములు వృద్ధికావలవు. వివిధ అరబ్బీ రాజ్యాల పరస్పర సహకార సాహచర్యము ఆర్థిక వ్యాపార వ్యవహారములలోను విద్యా విషయములలోను న్యాయసూత్ర విషయములలోను యేవిధముగా నుడవలెనో నిర్ణయించుటకు వేర్వేరు కమిటీలు ఏర్పాటు చేయబడెను. ఈ అరబ్బీ రాజ్యాల సభ్యత యుద్ధం తాలు కోసం ఏర్పడినది కాదు. శాంతి ప్రతిష్ఠాపనకై ఏర్పడినదని సహస్పాపాలు గారన్నారు.

ప్రాచ్యదేశాలవారికి పాశ్చాత్యులకు ఉండే ద్వేషవైషమ్యాలను పోగొట్టటానికి ప్రయత్నిస్తుంది. పాలస్తీనాలోని అరబ్బులకు హక్కు స్వాతంత్ర్యములను లభించజేయుటకు యీ అరబ్బీరాజ్యాల సమాఖ్య కృషిచేయగలదు. పాలస్తీన్ వ్యవహారం చాలా చిక్కులతో కూడిన సమస్య. అయినప్పటికీ బ్రిటిష్‌వారి సహాయంతో యీ సమస్యలన్నీ పరిష్కరించాలి. ఇతరదేశపు పాలస్తీనాలో నివాసంగా నుంటున్న యూదులు అక్కడ నుండవచ్చును. కాని యీ కాలక్రమ యూదులను యిచ్చుటకి దిగుమతి చేయడం కూడదని అరబ్బు రాజ్యాలవారు అభిప్రాయపడ్డారు పాలస్తీనాలోని అరబ్బులు యూదులు క్రైస్తవులు ఒక్క కూటంగా ఉండి పాలస్తీనా రాజ్యాన్ని ఉచ్చదశకు తీసుకోవాలి. రాయిటరు

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 30:

న్యూయార్కు పత్తి: అక్టోబరు	22-13/22.14
డిశెంబరు	22.08 / 22.09
జనవరి	22 02 / 22.02
మార్చి	22.13 / 22.13
మే	22.14 / 22 14
జూలై	21.97 / 21.98
మిడ్లింగ్ హాలు	22.55
డిశెంబరు (గరిష్టధర)	22.10
(కనిష్టధర)	22.05

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	22.08
నిన్న ..	22 00
నేటి ముగింపు వెల	22.08
నిన్న ..	21 99

జయకరుగారి అభిప్రాయం

(1-వ పేజీ తరువాయి)

ణమును దాపక్షగల రాజకీయవేత్తకు నిమిత్తములేదు. ప్రియసోదరులమన్య విభిజనము జగిగయేటల యెప్పుడో ముందు రెండుభాగములు మరల ఏకమగు అవకాశముండును. కాని ఎప్పుడో జరుగగల దానివిషయమై యిప్పుడాలోచించుట అప్రస్తుతము.

జిన్నాగారు జేరము చేయవచ్చును

ఇప్పటికి యిరువురు నాయకులు విడిపోయినారు కాని మహాత్ముని ప్రణాళిక జిన్నాగారిచేతిలో నున్నది. అది చెక్కుచెదరకుండ నున్నదనియు, ఉపసంహరించుకొనబడలేదనియు, మహాత్ముడు పత్రికా ప్రతినిధులసభలో చెప్పియుండెను. ముస్లిములకు నాయకుడు దానిని ఖచితముగా నిరాకరించి యుండలేదు గూడను. జిన్నాగారు సహజంగా కడు నేర్పరి. ఆయనవత్తులు మొదట రెండు టేబిలు సభలో చాలకుకు జయప్రదమయ్యెను. పట్టి జిన్నాగారు ఈ ప్రణాళికను బ్రిటిష్ ప్రభుత్వముతో రాయబారములు చేయుటకు ఉపయోగింపవచ్చును భారతనాయకులతో ముందు రాయబారములు జరుపు సందర్భమున ఆయన ఈ ప్రణాళికను ప్రాతిపదికగా నైకొనునని గూడా తలపవచ్చును. సాధ్యమైనంత త్వరలో మహాత్ముడు సాగింపదలచుచున్న ఈ రాయబారములలో జిన్నాగారు తనంతట తానుగాని, ముస్లిమ్ లీగువారి ఒత్తిడిచేగాని ఈ ప్రణాళికను పునరుద్ధరించిన యెడల దానిని ప్రతిఘటించుటకు మహాత్ము డవకాశపడకపోవు. ప్రస్తుత సంభాషణలు విఫలమైనందుకు కొందరు సంతోషభరితులైయున్నారు. కాని మహాత్ముడు రేపు నూతన ప్రణాళికలో అంగీకరించిన సిద్ధాంతముల ప్రాతిపదికపై మరల సంభాషణల ప్రారంభమునకవకాశము కలదనియు, మహాత్ముడికను లొంగిపోవు నవకాశ మక్కడనియు వారు మరవరాదు. అ. ప్రె.

నిమ్న జాత్యుద్ధరణ

డా॥ అంబేద్కర్‌గారి ప్రసంగం

గుడివాడ, అక్టోబరు 1:

వైస్రాయి కార్యనిర్వాహక కార్మికశాఖాసభ్యుడు డాక్టర్ అంబేద్కర్‌గారికి ఇక్కడ అసోసియేషనువారు తరఫున సమర్పించబడిన నిమ్నజాతి బాంబాలికలు చదువుకై హిందువుల సహాయంపై ఆధారపడకూడదనీ, స్వయంసహాయం పైనే ఆధారపడాలనీ అంబేద్కర్‌గారు సలహా ఇచ్చారు బాలికలకు నిమ్నజాతి వారికి ఇప్పించేవిషయమై తానొక ప్లానును తయారుచేస్తున్నానని కూడా అన్నారు. ఇదుకుగాను ఆల్ ఇండియా షెడ్యూల్డు కమిషన్‌ను స్థాపిస్తారట. అస్పృశ్యుల సహాయార్థం ఈ సంఘం ద్వారా ప్రభుత్వ ఏటేటా 5 కోట్ల రూపాయలు వెచ్చిస్తుందట.

"విప్లవం లేపండి"

ఆస్ట్రియనులకు మాస్కో రేడియో హెచ్చరిక

మాస్కో, అక్టోబరు 1: అంతర్యుద్ధాన్ని సత్వరమే ప్రారంభించి జర్మనులపై తిరుగుబాటు లేవదీయవలసి దని ఆస్ట్రియన్ ప్రజలకు మాస్కో రేడియో ప్రత్యేక సందేశాన్ని అందజేసినది. హిట్లర్ ఇప్పటికే 10 వేలమంది ఆస్ట్రియనులను కాంసెంట్రేషన్ క్యాంపులలో వేశాడనీ ఇతడు ఇంకా తీవ్రంగా చేయిచేసుకొనక పూర్వమే విప్లవం ప్రారంభించవలసిందనీ ఈసందేశం ఉద్బోధించిరి.

ఆస్ట్రియనులు ఇలాచేసినట్లయితే, ఈసంవత్సరాంతం లోపుగానే యుద్ధం ముగియడానికి సహాయపడిన వారవుతారట.

డా॥ కాంతారావుగారి ప్రకటన

సెప్టె 29:

డా॥ కాంతారావుగారు, ఎల్. ఐ. ఎం. అసోసియేషను ఉపాధ్యక్షులు, సెంట్రలు బోర్డు ఆఫ్ ఇండియను మెడిసను సభ్యులు యిట్లు ప్రకటించిరి.

"సెంట్రలు బోర్డువారు నేటి సభలో, పాఠశాల స్వచ్ఛహారములందు అధికారుల చర్యలు నిరసించుచు, సెలవు అనంతరం స్కూలు తెరవాలనియు, శిక్షా చర్యలు ఉపసంహరించుకొని, పరీక్షలు వాయిదా వేసి, పాఠశాలలో లోపాలు యీలోగా సవరించాలని కోరుచు తీర్మానించిరి."

బోర్డు అధ్యక్షులయిన ప్రిన్సిపాలుగారు, ఈ సభలో మాట్లాడుచు, పాఠశాల సెలవు అనంతరం తెరుచుటకు ప్రభుత్వంవారు అనుమతించిరని సభలో చెప్పిరి. ప్రభుత్వంవారు శిక్షా చర్యలు రద్దుచేయు విషయమున పాలుభూతితో విచారింపగలరని ప్రిన్సిపాలు సూచించెను.

డా॥ లక్ష్మీపతిగారి రాజీనామా బోర్డుకి అందలేదు.

మహాత్ముని ప్రకటన

1 వ పేజీ తరువాయి

మలో జిన్నాగారు ఉన్నారు. ప్రజాభిప్రాయ నిర్ణయం అనుసరించి అత్యధిక మహమ్మదీయులు గల ప్రాంతాలు స్వతంత్రపాకిస్థాన్ రాజ్యంగా ఉండవచ్చునని నేను అంగీకరించాను. కాని దేశరక్షణ నిమిత్తమైన విదేశాంగ వ్యవహారాలలోను రహదారుల వ్యవహారాలలోను హిందూ స్థాన్‌తో పాకిస్తాన్‌కు పరస్పర మైత్రి పత్రములుండవలెనని నేను వాదించాను. కాని నావాదనను ఏమాత్రం జిన్నాగారు అంగీకరించలేదు. హిందువులు, మహమ్మదీయులు భిన్నజాతులనే వాదన ఆయన వదలిపెట్టలేదు. జిన్నాగారి సిద్ధాంతం సత్యసమ్మతమైనట్లయితే ప్రపంచ మంతా నన్ను ధిక్కరించి నప్పటికీ నేను ఆయనతో ఏకీభవించేవాడనే. కాని ఆయన సిద్ధాంతం సమాలంగా తప్పు పాకిస్థాన్‌లోచేరే ప్రాంతాల ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా కోట్లకొలది ప్రజలభవిష్యత్తును నే నేవిధంగా నిర్ణయించగలను.

మదరాసు రేడియో

అక్టోబరు 2 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.40; మ॥ 1.0 యం. వెంకటస్వామిరాజు (గోటువాద్యం) మ॥ 1.40; 2.30 కీర్తనలు. 2.10 ఆర్. ఆర్. మూర్తి. సా॥ 5.30 స